జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H NL. 18
సంపుటి: 59 సంచిక 15
15-4-1988
శుక్రవారం
12 పేజీలు రూపాయి

ఉత్తేజభరితం, ఉత్సాహపూరితం!

14 తేది నెల్లూరు మైపాడులో జరిగిన ఉప్పు సత్యాగ్రహ పునఃప్రదర్శనాన్ని గురించి ఎవ్వరినో అడిగినా, ఒక్క కే మాట చెప్తారు. ఉత్తేజభరితం, ఉత్సాహ

స్వాతంత్ర్య పోరాటపు వాతావరణాన్ని సృష్టించిన మైపాడు ఉప్పు యాత్ర

పూరితం; నభూతోనభవిష్యతి! వేనకువేల ముక్తకంఠాల ప్రశంస అది!!

అది ఉప్పుసత్యాగ్రహపునః ప్రదర్శనం కాదు; మననమూ కాదు; సంస్మరణమూ కాదు. 14 తేది జరిగింది నిజమైన ఉప్పు సత్యాగ్రహమే అనిపించే విధంగా వుంది. అదీ సామాన్యమైందివాదు, 1930 లో కూడా జరగనంతటి భారీగా జనసందోహంగా ఆకర్షణీయంగా దీక్షా పూర్వకంగా చిత్తశుద్ధిసమ్మిళితంగా బ్రహ్మాండంగా జరిగింది. ఈ పోలిక మాటికాదు; 1930 ఉప్పుసత్యాగ్రహంలో స్వయంగా పాల్గొన్న ఒక స్వాతంత్ర్య యోధుని స్వంతమాటలివి. కొంతే ఉన్న రక్కుమైనా అరవైఏళ్ల తర్వాత అనాటి ఉత్తేజం అంకితభావం మరలా కాంగ్రెస్ వాదులను ప్రజలను మరొకసారి ఆవరించాయాఅనిపించింది. లేకుంటే అంత ఉత్సాహంగా ఉద్వేగంగా వేడుకగా అంత క్రమశిక్షణతో జరిగివుండేదికాదు. త్రివర్ణ పట్టీ పట్లవాటుగా వేసుకొని, గాంధీటోపీ పెట్టుకొని, నిర్మలంగా నిశ్చలంగా మౌనగంభీరంగా వుండిన గోపాలరెడ్డిగారి మూర్తిని చూస్తే ఆయనలో అనాడు ఉప్పుసత్యాగ్రహావేశం మరలా పూనిందాఅనిపించింది!

14 తేది కార్యక్రమానికి నిండుదనాన్ని దండిదనాన్ని ఇచ్చింది ఎడమొగం పెడమొగంగావుండిన జిల్లాకాంగ్రెస్ నాయకులం

—కొరవ 7 వ పేజీలో



పైనెల్లూరుజిల్లాలో 1930 లో ఉప్పుసత్యాగ్రహం చేసినవారిలో మొదటగా అరెస్టుచేయబడి మూడునెలలపాటున గూడూరు కోర్టులో శిక్షింపబడిన ఐదుగురు - ఎడమనుండి వరుసగా - బత్తెన రామకృష్ణారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, బొమ్మా శేషురెడ్డి, రేబాల సుబ్బరామరెడ్డి, దువ్వూరు బలరామరెడ్డి.

అందరికోసం జలగం తపన- అందరికోపం ఆయన పైనే!

రాష్ట్రంలోని పలువురు ఇతర ఎమ్మెల్యేల [illegible] పి. సి. సి. అధ్యక్షుడుగా శ్రీ జలగం వెంగళరావు [illegible] వలు [illegible] వాస్తవంగా [illegible] ఎమ్మెల్యేల [illegible] హైకోర్టు, సుప్రీంకోర్టులలో వున్న అవినీతి ఆరోపణ కేసులు, పార్టీలో అసమ్మతి, ప్రజల్లో క్షీణిస్తున్న ప్రతిష్ట వ్యక్తిత్వ (శ్రీ రామారావు)విషయంలోనైనా [illegible] పరిస్థితి [illegible]. ఈ పరిస్థితిలో [illegible] రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ వ్యతిరేకిస్తుంది. వర్గాలను [illegible]. అన్నివైపులనుంచి ఆ పార్టీపై ఒత్తిడి తెచ్చేందుకు, పార్టీని తిరిగి అధికార పథంపైపు నడిపించేందుకు శ్రీ వెంగళరావు వంటి సీనియర్ నాయకుడినికొనసాగించడం తప్పని సరి కాంగ్రెస్(ఐ) అధిష్టానవర్గం భావిస్తున్నదని తెలిసింది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిని రాజ్యసభ ఎన్నికల రంగం నుండి [illegible] శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణకు టిక్కెట్టు ఇప్పించడంతోపాటు, జిల్లా కాంగ్రెస్ సంఘాలను పునర్ నిర్మించేందుకు [illegible] వంటి కారణాలవల్ల పి. సి. సి. లో శ్రీ వెంగళరావు తిరిగి [illegible] [illegible] భావించవచ్చు.

శ్రీ వెంగళరావు పార్టీలోని అన్ని వర్గాలను కలుపుకొనిపోవడంలేదని, వారాంతపు అధ్యక్షుడుగా [illegible] కాంగ్రెస్ అసమ్మతివర్గం, ప్రత్యేకించి శ్రీ విజయభాస్కరరెడ్డి వర్గం [illegible] నాయకుడుగా అధిష్టానవర్గం [illegible]

హైదరాబాదు లేఖ

పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఈ [illegible] అధిష్టానవర్గం కొంతకాలంగా పి. సి. సి. నుంచి శ్రీ వెంగళరావును తొలగించే విషయంలో ఊగిసలాట ధోరణిని ప్రదర్శించింది. శ్రీ విజయభాస్కరరెడ్డి వర్గం నిరంతరం చేసే ఫిర్యాదులకు విసుగెత్తి అధ్యక్ష పదవిలో శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిని [illegible] అధిష్టాన వర్గం సన్నాహాలు జరిపిందారు. ఈ సంగతి తెలుసుకున్న అసమ్మతివర్గంవారు శ్రీ వెంగళరావు స్థానంలో శ్రీ జనార్దనరెడ్డి వస్తే తమకు మరింత ప్రమాదమని భావించి ఆయనకు పి. సి. సి. పదవి ఇవ్వరాదని ఢిల్లీకి టెలిగ్రాముల ప్రవాహాన్ని పంపడంతో ఆ ప్రతిపాదనకు అడ్డుకట్ట పడింది.

ఈ తరుణంలో శ్రీ వెంగళరావు జోక్యం చేసుకొని పి. సి. సి. విషయంలో ఊగిసలాట ప్రదర్శిస్తే అందుకు సంబం

—కారవ 8 వ పేజీలో

పినాకినీ తీరం

సాధ్యమా?

[illegible] జిల్లాలో [illegible] సాధ్యమా? [illegible] అంటుందా? స్వభావం మార్చుకుందా? [illegible] మాటలో [illegible] సంతరించుకోవడానికి, [illegible] దానికి [illegible] ప్రయత్నిద్దామని [illegible].

స్వయం శిక్షణ, స్వయం నియంత్రణ, స్వయంలోచన, స్వంతనిర్ణయ [illegible] లేక, ఏ రాజకీయ పార్టీల లోనో, ఏ రాజకీయ గురువుల వద్దనో [illegible] ప్రబోధాన్ని పొంది, సాధన చేసి, దాని [illegible] మార్పు సంపాయించుకో వలెనా? వివాదరాహిత్యపు [illegible] నిష్ణాతుడై, అందరికీ అన్నివేళలా స్వాగత ద్వారాలుతెరచివుంచి, ఇతరులను [illegible] [illegible], [illegible] కాంగ్రెస్ నాయకుడు ఎవరైనా వున్నారా? వెతికితే [illegible] వుంటాడు!

[illegible] వెళ్లినా, చెరలు విషధంగా వున్నా పైకి [illegible], [illegible], సుశీలాలభావం అపారంగా [illegible] ప్రదర్శించకుండా [illegible] వారు [illegible] వుంటారు. చెడు మాట్లాడరు. చెడు చూడరు. చెడు వినరు అనేమాత్రాన్ని [illegible] నియమబద్ధంగా అనుసరించేవారు అరుదుగా వుండవచ్చు. నరుడుపులో కావలసినంత [illegible] నవ్వుతూ నవ్విస్తూ నరదాగా కాలక్షేపంచేసే [illegible] అనిపించు కునేవారూ వుంటారు. అటువంటివాళ్ళందరికోసం వెదుకుతూ [illegible] అందుబాటులో వున్న [illegible] మేగోదనుంటి" అందరికీ [illegible] "అనే విషయంలో మంత్రోపదేశం పొందితే సరిపోలేదా అనిపిస్తుంది. ఇప్పటివరకు ఆయన అందరికీ విహితుడుగానే వున్నాడు; కనీసం ఎవ్వరితోనూ విరోధంలేదు. [illegible] విషయంలోనే [illegible]; అయితే ఆయన కాంగ్రెసేతరుడనుకోండి! అందువల్ల నాకు అవసరమైన శిక్షణకు [illegible] సరిపోలాడు; ఆయన్ను ఆశ్రయించవచ్చు!

అట్లనే కోపం తగ్గించుకోడానికి, [illegible] అదుపులో పెట్టుకోడానికి గురువుగా [illegible] స్వీకరిద్దామనివుంది. ఏమంటారు?

ఇప్పుడు ఈ అవసరం ఎందుకు కలిగిందంటారా? రాజకీయాలలో [illegible] నేర్చుకోడానికి ఎప్పుడైతేనేమి!

మైపాడు స్తూపం

మైపాడు [illegible] సత్యాగ్రహ [illegible] చిహ్నంగా నిర్మించిన స్తూపాన్ని చూసి శ్రీ గోపాలరెడ్డిగారికి [illegible] పొంగి ప్రవహించింది. నాకుమాత్రం దాన్ని చూడకముందు వున్న [illegible] చూచినతర్వాత [illegible]

—కారవ 10 వ పేజీలో

మునిసిపాలిటీలో ముసలం పుట్టింది!

యాదవ కులంలో ముసలమంటారే, అటువంటిదేదో పుట్టినట్లుంది నెల్లూరు మునిసిపాలిటీలో! సంవత్సరంపాటు నిశ్శబ్దంగా, నిశ్చలంగా వుండిన మునిసిపల్ రాజకీయ కోనేరు హఠాత్తుగా కల్లోలభరితమై పోయింది.

రమేష్‌రెడ్డి [illegible] అనాలో, అదృష్టమనాలో తెలియదు కాని అడుగడుగునా ఆటంకాలు కల్పించవలసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఆయన జేబులోని మనుష్యులైపోయారు. అంటరా అందాన లేని అనుకోయినా, కొందరుమాత్రం రమేష్‌రెడ్డి పాటకు పల్లవి పాడడంతో ఇంతకాలం ప్రతిపక్షమనేది నిర్వీర్యమై పోయివుండింది. అంత ప్రశాంతంగా వుండిన వాతావరణం ఎమ్మెల్యే సుబ్బారెడ్డి, చేర్మన్‌ల వాక్ మర్షణలో తుఫాన్ లాంటిదిలో [illegible] సంచలనాత్మకంగా మారి పోయింది.

నిజానికి పరిస్థితులు తీసుకవస్తే, తప్పని పరిస్థితి ఏర్పడివుండేదప్పు. సుబ్బారెడ్డిగారిలో మునిసిపల్ రాజకీయాలలో వుండు పెట్టాలన్న ఆలోచన, ప్రయత్నం చేయకముందే, పేదవెనుక పైసేచేర్మన్ అనే [illegible] గిలింది, నోరుమాత్రం కట్టిపడేసి, యాక్టివ్ రాజకీయాలనుంచి 'రిటైర్' చేయించిన పుట్టా బలరామిరెడ్డిగారిని, చేర్మన్ రంగంలోకి దించాడు. ఆయన [illegible] తిట్టాడు; వెంటనే [illegible] అయన్ను, చేర్మన్‌ను కలిపి తిట్టాడు; మధ్యలో పసుపురంగు [illegible] కున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు కొందరు చేర్మన్‌కు మద్దతిస్తూ మాట్లాడారు. [illegible] నెత్తిన [illegible] ప్రయత్నించారు.

రామాయణంలో పిడకల వేటలాగా బి జె పి కౌన్సిలర్ శ్రీ కరణం భాస్కర్ [illegible] ఆయనెప్పటినుంచో [illegible] అద్దె బాకీపడివున్నాడట మునిసిపాలిటీకి; చేర్మన్ మెహర్బానీ సంపాదిం

—కారవ 10 వ పేజీలో

> ★ కాంగ్రెస్, దేశం- సమ్మతి, అసమ్మతి కౌన్సిలర్లు కుమ్ములాడుకుంటున్నారు
> ★ కరణం భాస్కర్ పదవి ఊడగొట్టే వ్యర్థప్రయత్నం
> ★ మధ్యలో అధికార్లు నలిగిపోతున్నారు!

వున్నట్లులేదు. వున్నా 1[illegible] మంది కౌన్సిలర్లలో ముగ్గురు నలుగురు తప్ప అందరూ చేర్మన్ వాకిట పడిగాపులు కాయడం, వారిలో తన స్వంత అల్లుడూ వుండడంతో ఎమ్మెల్యే గారు [illegible] దొంగలాగా [illegible] వుండిపోయారింతకాలం. అదిరించిపెట్టాల్సిన ప్రతిపక్షీయులే అడుగులకు మడుగులొత్తుతున్నప్పుడు, [illegible] తలబద్దలుకొట్టుకున్నా [illegible] తెలుగుదేశం అసమ్మతీయులు [illegible] ముడుచుకుని వున్నారు.

మార్కెట్ [illegible] అని చేర్మన్, ఎమ్మెల్యేలు [illegible] అంతలో [illegible]. అసమ్మతికౌన్సిలర్లనాలో, అసం ప్రతినిధులనాలో తెలియని [illegible] నరసింహారావు, కె. వి. రాఘవరెడ్డిల జంట [illegible] రాజేసింది. కౌన్సిల్ [illegible] కొన్ని తీర్మానాలపై [illegible] నిరసన తెల్పను సిద్ధమైనారు. పర్వమైలు అంటని, నిరతమైన కాంగ్రెస్ కౌన్సిలర్ల జంట పులిమి రత్నాకరరెడ్డి, [illegible] సుధాకరరెడ్డి వారితోపాటు [illegible] వారు.

[illegible]

జమీన్‌రైతు

ఈ దుర్మార్గాన్ని అరికట్టలేరా?

మనరాష్ట్రంలో పరీక్షలు అన్నీ మన విద్యాశాఖ పరువు అనమర్థవుశాఖ అయిపోయింది. ఒక్క విద్యాశాఖనే ఎందుకు నిందించాలి? అసలు ప్రభుత్వమే అసమర్థవుదై పోయింది. లేకుంటే ప్రతిసంవత్సరం పరీక్షాపత్రాలు వెల్లడికావడమేమిటి? ముందుగానే ప్రకటించకు వత్రికలరాందడమేమిటి? నిత్యజీవిత వస్తువులలె బజారులో ప్రశ్నాపత్రాలు వేడివేడి మిరపకాయ బజ్జీలలె అమ్ముడవడమేమిటి? లక్షలరూపాయలు గడించడానికి ప్రశ్నాపత్రాలు ఒక వ్యాపారమార్గం కావడం ఏమిటి? ఇన్నిసార్లు వెల్లడవుతూ, ఇంత అలజడి ఆందోళన కలిగిస్తూ ప్రభుత్వాన్ని, విద్యార్థినీ విద్యార్థులు వారి తలిదండ్రులను చికాకుపరుస్తూ నష్టపరుస్తున్నా తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోలేక పోవడమేమిటి? ప్రశ్నాపత్రాలు వెల్లడికావడం ఒక ఆనవాయితీ అయి పోవడమేమిటి?

సిగ్గుచేటుగావుంది ఈ విషయం. మరీ నాలుగేళ్ళనుండి ఈ వ్యాపారం విచ్చలవిడి అయిపోయింది. ఏ దుర్మార్గులో, ఏ దురాశా పరులో, ఏ అవినీతిపరులో, ఏ ఆక్రమార్జన ఆపాదభూతుల జీవానికి; వెల్లడికాకుండా చర్యలు తీసుకోలేని ప్రభుత్వ చేతగానితనానికి ప్రతి సంవత్సరం కొన్నిపరీక్షలు వాయిదాపడడం, ఏకబిగిన రాత్రింబవళ్ళు చదివి పరీక్షలకు తయారై వ్రాయాల్సినసమయానికి వాయిదాపడితే ఆ పిల్లలు ఎంత నిరుత్సాహపడిపోతారు: ఎంత ఆవేదనకు గురియవు తారో కొంచమైనా ఆలోచిస్తున్నారా?

ప్రశ్నాపత్రాలు వెల్లడియైనట్లు రచ్చకెక్కి తెలుస్తున్నవి కొన్ని అయితే, నిశ్శబ్దంగా బయటపడుతున్నవి మరికొన్ని. రచ్చ కెక్కిన వాటివల్ల ఆ పరీక్ష వాయిదాపడి విద్యార్థులందరూ కష్టనష్టా లకు గురికావడం జరుగుతుంది. కాని రహస్యంగా వెల్లడయ్యేవాటివల్ల అపరం చదవకుండా, వెల్లడైన ప్రశ్నాపత్రంపరకు సమాధానాలు "బట్టీపట్టి" పరీక్షలోనెగ్గి నూటికి ఎనభై తొంభై మార్కులు తెచ్చు కునే మొద్దుగాళ్ళు మేధావంతులుగా పైకిపోవడం: సంవత్సరంపొడవునా శ్రద్ధగాచదివి పరీక్షకు తయారైన విద్యార్థి సాధారణ మార్కులతో వుత్తీర్ణుడై వెనకబడిపోవడం జరుగుతున్నది. ఇంతకంటే అన్యాయం, అక్రమం, ఘోరం మరొకటేమి వుంటుంది?

ఒకసంవత్సరం వెల్లడిఅయినతర్వాత రెండవసారైనా బయట పడకుండా కఠినమైనచర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలమవు తున్నది? గతంలో వెల్లడికావడానికి కారణాలు, కారకులవిషయం సమ గ్రంగా దర్యాప్తుజరిపి బాధ్యులైనవారిని తగినవిధంగా శిక్షించివుంటే, తగినవిధంగా చర్యదీసుకొనివుంటే, ప్రశ్నాపత్రాన్ని బయటపెట్టడం ప్రాణాంతకమనేభయం కల్గించివుంటే రెండోసారి పిసరంతైనా బయ టకు వస్తుందా? అసలు ఎక్కడ ఎవరివల్ల ఇవి బయటకువస్తున్నాయి? ప్రశ్నాపత్రాలు తయారుచేసేవారివల్లనా? వాటిని సరిచూచి నిర్ధారించే వున్నతాధికార్లవల్లనా? అచ్చయ్యేసమయంలో ప్రెస్‌ల మూలంగానా? అదీకాకుంటే ఏదోఒక కేంద్రంలో ఎవరోఒకరివల్ల బయటకువచ్చి అది రాష్ట్రవ్యాప్తమౌతున్నదా? ఎట్లావెల్లడవుతున్నాయి, ఎవరివల్ల వెల్లడవు తున్నాయి అనేదికూడా ప్రభుత్వం నాలుగుసంవత్సరాల తర్వాతకూడా కనిపెట్టి ఆ మార్గాలను మూతవేయలేకుండా వున్నదంటే విద్యాశాఖ గాని, దానికి అధ్యక్షతవహించే మంత్రివర్యుడుకాని, ప్రగల్భాలుపలికే ముఖ్యమంత్రిగాని నిరర్థకులనేగదా అనుకోవాలి? గతంలో వరుసగా ఈ విధంగా ప్రశ్నాపత్రాలు వెల్లడైన సాదృశ్యంలేదు: ఆ ప్రత్యేకత, ఆ నిర్వాకం, ఆ కీర్తిగౌరవాలు తెలుగుదేశం ప్రభుత్వానికి, దాని అధి పతి రామారావుగారికని చెప్పితీరాలసిందే!

మంత్రి రాజీనామా యిచ్చినందువల్ల పరిష్కారమయ్యే సమస్య కాదిది. అట్లా పరిష్కారమయ్యేదైతే గతసంవత్సరం గాలి ముద్దు కృష్ణమనాయుడు పైదొలగాడు కాబట్టి, ఈ సంవత్సరం అది పునరా వృతమై వుండకూడదు. అసలు తనశాఖలో జరిగిన ఒక తప్పుకు రాజీనామా యిచ్చిన మంత్రిని నాలుగురోజులతర్వాత మరలా మంత్రి వర్గంలో ఎప్పుడైతే చేర్చుకున్నారో అప్పుడే అదొక ప్రహసనమనే భావం కల్గించింది. అందువల్ల మంత్రుల రాజీనామాలు అనవసరం. గూఢచారిశాఖద్వారా ప్రశ్నాపత్రాలవెల్లడికి ఎవరుకారకులో నిర్ధారించి, వారిని శిక్షించి, ఇంకెప్పుడూ ఒక్కప్రశ్న అయినాసరే బయటకు రాకుండాచూడడం అవసరం. అపని చేయలేనప్పుడు పబ్లిక్ పరీక్షలే అనవసరం.

జమీన్‌రైతు

16-4-1938

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి నిర్యాణము

దేశోద్ధారక విశ్వదాత కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారు 11 తేది మధ్యాహ్నం 12 గంటల వరకు మామూలు ప్రకారముండి, అల్లుడు శంభుప్రసాదుగారితో వ్యవ హార విషయములు మాట్లాడి పంపిరి. సుమారు ఒంటిగంట సమయమునకు వారికి గుండె భారముకలిగి, వైద్యునకై పంపగా వారువచ్చి పరీక్షించి ఇంజక్షను చేయుటకు ముందు వచ్చు లోపుననే పంతులుగారికి ఆయాసమెక్కువై ఆఫీ సులో యున్న శంభుప్రసాద్‌గారిని పిలిపించమని చెప్పి కొమార్తెను దగ్గర పిలిచిరి. 2.15 గంటలకు సునాయాస ముగ ప్రాణములను కోల్పోయిరి. పంతులుగారి నిర్యాణవార్త టెలిఫోను ద్వారా నగరమంతయు వ్యాపించెను. ప్రధాన మంత్రియు, ఇతర మంత్రులు, పుర ప్రముఖులు [illegible] శ్రీ [illegible] పంతులుగారి మహాప్రస్థానము [illegible] కడు గాంభీర్యముతో వెల్లడించిరి. మరు నాడుదయం అంత్యక్రియలు జరిగెను.

పెళ్లేటిగారి అస్తమయం

గూడూరు వాస్తవ్యులును, దక్షిణ బోర్డు అధ్యక్షులునగు పెళ్లేటి వెంకట సుబ్బారెడ్డిగారు గత 4 తేది సాయం త్రం 6¾ గం॥ లప్పుడు జిల్లా బోర్డు భవనంలో పనిచేయుచు హృదయ స్పందన మాగిపోవుటవల్ల అకస్మా త్తుగా మరణించిరి. ఏడు ముప్పది సంవ త్సరాలుగా తాలూకా జిల్లా బోర్డులలో వీరు చేసిన సేవ మరువరానిది.

50 ఏళ్ల క్రితం ఈ వారం

కాశేశ్వరరావు పంతులసభ

ఈ నెల 15 తేది సాయంత్రం తిప్పరాజు సత్రం వద్ద కాశేశ్వరరావు పంతులవారి ఉపన్యాసం జరిగింది.

పంతులుగారిని [illegible] అనగనగాని యుంటే కాంగ్రెసు ఆఫీసులో [illegible] సమావేశం జరిపి తీర్మానాలు చేయ్య కోవలసియుండె. అట్లుగాక [illegible] పెరసపలగాపుంటే [illegible] సభల్లో [illegible] రాజకీయ దృష్టితో [illegible] తెలియరాదు.

దేశోద్ధారకునకు "మాలపిల్ల" అంకితము

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వర రావుగారి నిర్యాణమునకు [illegible] సూచకముగ సారథి ఫిలిమ్సు వారు తీయుచున్న "మాలపిల్ల" షూటింగు రెండు దినములు నిలుపబడెను. "మాలపిల్ల" ఫిల్ము దేశోద్ధారకునికి అంకితము చేయబడును.

ధాన్యం ధరలు

మొలగొలుకులు పుట్టి	రు. అ. పై.
మొదటి రకం (పాతవి)	6-15-0
(98 శేర్లుగర బస్తా)	
మొదటి రకం (కొత్తవి)	5-4-0
బియ్యం మొదటి రకం	15-0-0
(105 శేర్లుగల బస్తా)	15-8-0 వరకు
జొన్నలు 1120 శేర్లకు	63-0-0
రాగులు ,,	54-0-0

కరెంటుకోతతోనే ఈ ప్రభుత్వపతనం ఖాయం

రాష్ట్రప్రభుత్వం కరెంటుకోతను ఇంకా పెంచనున్నదని ఇటీవల పత్రికలలో చదివి దిగ్భ్రాంతిచెందాను. ఈ కరెంటు కోతతోనే తెలుగుదేశం ప్రభుత్వ పతనం ఖాయమని నిర్ద్వంద్వంగా చెబుతున్నాను: వెంగళరావుగారి హయాంలో పుష్కలంగా వుండిన విద్యుచ్ఛక్తి రామారావుగారి హయాంవచ్చేసరికి ఎందుకు దిగజారి పోయింది? ప్రణాళికా నిధులను పిల్లిపిండ, ఎలుకపిండ పెట్టి ప్రణాళికేతర మార్గాలలో ఖర్చుచేసి రాష్ట్రాన్ని అన్నివిధాలా అధో గతిపాలు చేస్తున్నారు ఈ రామారావు. కరెంటు లేకపోతే పరిశ్రమలు, వ్యవ సాయం ఏమికావాలి? ఏమిటీ దౌర్భాగ్య స్థితి. పేదలకు వరప్రసాదం, ఆత్మ గౌరవంవంటి నినాదాలతో ఈ తెలుగు దేశం ప్రభుత్వం ఎంతోకాలం మనలేదు. రాష్ట్రానికి అసమర్థపు ముఖ్యమంత్రి రామారావును గద్దెదించండి.

కావలి —శ్రీనివాసులు

తాగడానికి నీళ్లులేవు-భవనాలకైతే ట్యాంకర్లు!

నిప్పోఫ్యాక్టరీ ప్రాంతంలో ప్రజలకు తాగడానికికూడా నీళ్ళుదొరక్క అల్లాడ పోతుంటే బిల్డింగులు కట్టుకునే ధనికులకు మాత్రం మునిసిపాలిటీ ట్యాంకులతో నీళ్లు సరఫరా చేస్తున్నారు. ఇదెక్కడిన్యాయం; నోరున్నవాడిది, డబ్బున్నవాడిదే రాజ్యమా?

నెల్లూరు —టి. రమణారెడ్డి.

జమీన్‌రైతు

ఆఫీసర్లే అల్లాడిస్తున్నారు

మనుబోలు మండలం వీరంపల్లె గ్రామంలో రేషన్‌డిపో డీలరును సస్పెండ్ చేసి, మండలాధికార్లే బియ్యం, చక్కెర పంపిణీచేస్తున్నారు. ఈ ఆఫీసర్లు కొలిచే కొలతలు, తూకాలు డీలర్లకంటే అధ్వా న్నంగా వున్నాయి. అదేమని అడిగితే ఎవరికి చెప్పుకొంటావో చెప్పుకోపో అని దబాయిస్తున్నారు ఈ అక్రమాన్ని ఆపాలి.

వీరంపల్లె —ఒక పౌరుడు.

ఉప్పు సత్యాగ్రహం- 58 సంవత్సరాలనాటి కథ

> " స్తంభమునుండి నరసింహు నిపుడె
> ఉప్పునుండే స్వరాజ్యోదయము
> అదే శాసన ధిక్కారము
> కోటి కంఠాలతో మ్రోగింది "
>
> —గోపాలరెడ్డిగారి ''బొరవ సిరాజనాలు'' నుండి.

1929 డిసెంబర్‌లో లాహోర్‌లో జరిగిన కాంగ్రెస్‌కు జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షులైనారు. అదే మొదటిసారి అధ్యక్షుల కావడం; దానితో కాంగ్రెస్ ఒక మలుపు తిరిగింది. అంతర్జాతీయ వ్యవహారంలో కాంగ్రెస్ ధ్యేయం తెలుసుకోవడం కూడా అదే మొదలు. అప్పటికే మహాత్మా గాంధీ దేశనాయకుడుగా ప్రఖ్యాతి పొంది వున్నారు. దేశం ఇంకా అహింసాయుతం కాలేదు. దౌర్జన్యం, ద్వేషం ఇంకా ప్రబలంగానే వున్నాయని రాను 21, 22 లో ప్రారంభించిన సహాయనిరాకరణ ఉద్యమాన్ని ఉపసంహరించుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లాలో చౌరీ చౌరా గ్రామంలో పోలీసు స్టేషనుపై దాడి చేసి 18, 19 మంది పోలీసులను నిప్పు మంటలలో తంపేశారు. దానితో గాంధీగారు దానుసంధించిన శాసనోల్లంఘన అస్త్రాన్ని కొంతవరకూ తగ్గించి పెట్టినట్లు. నెహ్రూ అధ్యక్షత క్రింద దేశంలో నవ చైతన్యం వెల్లివిరిసింది.

తొలిసారిగా జనవరి 26 న సంపూర్ణ స్వరాజ్యం దేశానికి ధ్యేయమని సభలు



జరిపి తీర్మానించారు 1930 జనవరి 26 నుండి. ఆ దినమే దేశం స్వతంత్రాన్ని పొందిన తర్వాత రిపబ్లిక్ దినోత్సవంగా రూపొందింది. గాంధీ, నెహ్రూల నాయకత్వం స్వాతంత్ర్య పోరాటానికి పదును కలిగించింది. లాహోర్‌లోనే అప్పుడు కేంద్ర, రాష్ట్ర శాసనసభలలోని కాంగ్రెస్ సభ్యుల నందరినీ రాజీనామాలు ఇవ్వాలని ఆదేశించారు.

మన జిల్లాలో అప్పుడప్పుడే జమీందారీ పద్ధతి వ్యతిరేకత కూడా ప్రారంభమైంది. 1930 జనవరిలో వర్లాకుమిడి, వెల్లికోట జమీందార్‌లకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన శ్రీ విశ్వనాథదాస్ నెల్లూరుకు వచ్చారు.

దొడ్ల రామిరెడ్డి (విడవలూరు), నెల్లూరు వెంకట్రామానాయుడు జమీందారీ రైతుల సమస్యలలో చొరవ చూపుతూ వచ్చారు. విశ్వనాథదాస్‌గారి రాకతో మరింత ఉత్సాహాన్ని పొందటం, అప్పుడే ప్రారంభమైన జమీందారీ రైతు పత్రిక [illegible] ప్రచారాన్ని కలిగించడం జరిగింది. దర్శాత మూడు సంవత్సరాలకు ఆ కార్యక్రమంగా నాయకత్వం వహించి పేదలకు వచ్చినారు. దేశంలో 'పూర్ణ స్వరాజ్యాన్ని' ఇను మరింపజేశారు. అప్పుడే గాంధీగారు ఉప్పుతట్ల సత్యాగ్రహాన్ని ప్రారంభించా



శ్రీ దొడ్ల సుబ్బరామరెడ్డి
(అల్లూరు)

ఉపసంహరించుకున్నారు. నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యేవ్వటికి కాంగ్రెస్ కొంత మందంగానే వుండినదని. ప్రజల [illegible]

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి జ్ఞాపకాలు

లని సంకల్పించారు. గంజిలాగే పేదలకు కూడా ఉప్పు నిత్యావసరం వస్తువైపోయింది. అప్పుడు ప్రభుత్వానికి దానివల్ల ఆరుకోట్ల ఆదాయం! ఉప్పుమీద పన్ను తీసివేయా



శ్రీ గుద్దేటి వీరసుబ్రహ్మణ్యం
(గూడూరు)

లని గాంధీజీ కోరారు. దానికి ప్రభుత్వం వారు సుముఖంగా లేనందున మార్చి 12 తేదీన ''నేను ఎంచుకున్న 76 మంది శిష్యులతో దండి తీరానికి కాలినడకతో ప్రయాణం సాగిస్తాను. దండిలో ఉప్పు సత్యాగ్రహం చేస్తాను. నా శవం దండి సముద్ర కెరటాలమీద తేలినా ఫర్వాలేదు.

స్వరాజ్యం లేకుండా తిరిగి సబర్మతికి రాను'' అని శపథాలు చేసుకుని బయలు దేరినారు. దానితో ఉప్పు సత్యాగ్రహానికి ఎక్కువలేని ప్రచారం జరిగింది; విదేశీ పత్రికా విలేఖరులుకూడాపర్య ఆ యాత్ర వివరాలను వారి దేశాల్లో పత్రికలలో ప్రచురించారు.

ఉప్పుపేరుతో స్వరాజ్యర్యద్ధను ప్రజ్వలింపజేశారు. నిస్పృహతో కూడిన ప్రజలు మరల స్ఫూర్తిని పొంది, స్వరాజ్యానికై త్యాగాలు చేయసంకల్పించారు.

1919 'వైశాఖి' అను వారిటగాదినాడు అంటే ఏప్రెల్ 13తేదిన జలియన్ వాలా బాగ్‌లో ఏడెనిమిది వందల మందిని కాల్చి చంపేశారు. అంతకుముందే రౌలట్ చట్టం అనే పేరుతో కఠినమైనచట్టంలకు ప్రభుత్వం ఉపక్రమించింది. ఆ చట్టాన్ని ధిక్కరించేందుకు గాంధీజీ పంజాబ్‌కు పోవడానికి నిశ్చయించుకున్నారు. అయితే ఏప్రెల్ 6 తేదిన వారికి నిషేధ ఉత్తర్వులు జారీ చేశారు. అందువల్ల 1919 ఏప్రెల్ 6 మొదలు ఏప్రెల్ 13 వరకూ సత్యాగ్రహ వారంగా పరిగణింప బడుతుండేది. గాంధీజీ కూడా ఏప్రెల్ 6 నాడే ఉప్పు శాసనాన్ని ధిక్కరించుటకు నిశ్చయించుకున్నారు.

గాంధీజీ తనశిష్యవర్గంతో 240 మైళ్ల పాదయాత్ర చేస్తున్నపుడు దేశమంతా మహోత్సాహం చూపింది. వేలాదిజనులు వారిని అనుసరిస్తూ ఒక గ్రామమునుండి ఒక గ్రామానికి వెళ్లేవారు. నేనుఅరెస్టు అయితే సరోజినీ నాయుడు నాయకత్వం వహించగలదు. ఆమె తర్వాత తయాబ్జీ నాయకత్వం వహించగలదని గాంధీజీ ప్రకటించారు. నాలుగైదు దినాల తర్వాత గాంధీజీని అరెస్టుచేయడం, సరోజినీ నాయుడు నాయకత్వం వహించడం జరిగింది. అరెస్టుచేసిన వారిని పూనా తీసుక పోయారు.

ఇంతవరకూ ఇదంతా గాంధీజీకి సంబంధించిన చరిత్ర. ఇక

రెండవ భాగం

గాంధీజీ నిర్ణయం ప్రకారం ఆంధ్ర నాయకులంతా గుంటూరులో సమావేశమై ఏఏ జిల్లాల్లో ఎట్లా జరిపించాలో తీర్మానించారు. ఆయా జిల్లాలకు అనుగుణంగా 6 నుండి 13 తేదీలోపల అన్ని జిల్లాలలోనూ ఉప్పుసత్యాగ్రహం చేయడానికి నిశ్చయించారు. అయితే ఎందుచేతనో రాయలసీమ జిల్లాలలో ఉప్పుసత్యాగ్రహం చెయ్యలేదు. (కల్లూరు సుబ్బారావు వగైరా కొందరు వ్యక్తులు తప్ప.)



శ్రీ మేనకూరు వీరరాఘవరెడ్డి
(బుచ్చిరెడ్డిపాళెం)

నెల్లూరు జిల్లాలో శ్రీ ఓరుగంటి వెంకట సుబ్బయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. 1922 లోనే ఒక సంవత్సరం జైలుశిక్ష అనుభవించివుండినారు. వారే సత్యాగ్రహ శిబిరానికి దళాధిపత్యం వహించారు. దాళ్లపల్లి వెంకటసుబ్బయ్య గంటలు కొడుతూ

—తరువాత 11 వ పేజీలో

రామాయణామృతం పంచారు శ్రీ యల్లంరాజు

నిత్యనూతనం, సర్వజన రంజకమైన రామాయణామృతాన్ని తనివితీర గ్రోలే అవకాశాన్ని శ్రీ యల్లంరాజు శ్రీనివాస రావుగారు మొన్నిమధ్య నెల్లూరీయులకు కలిగించారు; సాహిత్య సదస్సు ఆధ్వర్యంలో టౌనుహాలులో జరిగిన రామాయణ సప్తాహంలో. శ్రీనివాసరావుగారి ఉపన్యాసం చెవుల తుప్పు వదలగొట్టింది; రామాయణ సారాన్ని చవిచూపించింది.

శ్రీయుతులు ప [illegible] దాసరి రామయ్య, మద్దాళి మల్లికార్జునరావు, జె.వి. రెడ్డి, ఉప్పలపల్లి గోవిందుశెట్టి, వక్రాల రామవెంకటనరసింహం, చిదంబరంగారలు రోజుకొకరు ఉపన్యాసకుని సత్కరించారు. కార్యదర్శి, శ్రీ తతుర్వేదుల నరసింహమూర్తి సప్తాహాన్ని నిరాటంకంగా నిర్వహించగా, అధ్యక్షుడు శ్రీ గోనుగుంట వెంకటసుబ్బయ్య స్వాగత వందనాలతో సరిపెట్టుకున్నారు.

పంచమ వేదం

కళాభారతి ఆధ్వర్యంలో ఇటీవల టౌనుహాలులో ''పంచమవేదం'' నాటకం ప్రద [illegible]

పూజారిగా డి. సి. సత్యమూర్తి, పూజారి భావగా రాజగోపాల్ తమ పాత్రలను చక్కగా పోషించారు. కళాభారతి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. కృష్ణగోపాల్‌స్వాగతం, అధ్యక్షుడు శ్రీ శంకరప్రసాద్ వందన సమర్పణ చేశారు.

లిటిల్ ఫ్లవర్

దర్గామిట్ట ఎ. కె. నగర్ లిటిల్‌ఫ్లవర్ ఇంగ్లీషుమీడియం స్కూలు అయిదవవార్షి

సింహపురి

కోత్సవం 3 తేది టౌనుహాలులో జరిగింది. జి కాం కోశాధికారి, సర్వజన హితుడు శ్రీ జె.కె. రెడ్డి ముఖ్యఅతిథి; వి.ఆర్ కాలేజి లెక్చరరు శ్రీ పి. శ్రీనివాసులు, స్కూలు కరస్పాండెంటు శ్రీ నారాయణ రెడ్డి ప్రసంగికులు. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా, శ్రీ శ్రీనివాసులు బహుమతులిచ్చారు.

ఆరోగ్య వారోత్సవం

ఆరోగ్యమే మహాభాగ్యమంటూ మొన్న వారమంత ఆరోగ్య వారోత్సవాలు [illegible]

యేషన్ నెల్లూరుశాఖవారు సింహపురీయులకు ఆరోగ్య చిట్కాలు బోధించారు. టౌనుహాలు రీడింగ్‌రూము మిద్దెమీద రకరకాల చిత్రపటాలతో వైద్య ఆరోగ్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. చిన్నపిల్లలకు ఉచితంగా రక్తపరీక్షలుచేసి, వ్యాధి నిరోధక టీకాలిచ్చారు. 7 తేది ప్రపంచ ఆరోగ్య దినోత్సవంనాడు జరిగిన సభలో ఆరోగ్య ప్రశ్నావళికి పలువురు వైద్య నిపుణులు సమాధానాలిచ్చారు. డాక్టర్ రెడ్డి శేషారెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సింహపురి స్వచ్ఛంద రక్తదాతల బృందం ఇంద్రజాల ప్రదర్శన ద్వారా రక్తదాన సందేశమిచ్చారు. అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ పూండ్ల శ్రీనివాసులురెడ్డి వందన సమర్పణ చేశారు.

జిల్లా టైప్‌రైటింగ్ ఇన్‌స్టిట్యూట్స్ సంఘం

నెల్లూరుజిల్లా టైప్‌రైటింగ్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ కె. హరిగోపాల్, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం. గిరిజాకుమార్, కార్యదర్శిగా శ్రీ పి. సురేంద్రనాథ్, సంయుక్త కార్యదర్శిగా [illegible]

అందరికీ వందనం

అఖిలాంధ్ర ప్రజలచే 1987 సంవత్సరం 'మాన్ ఆఫ్ ది ఇయర్' (విశిష్ట వ్యక్తి)గా ఎన్నికయిన కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి ని

కళలకు నిలయమైన విశాఖనగరం సన్మానించింది



N.T.RAMA RAO
Chief Minister

HYDERABAD
30-3-1988

Dear Sri Achut Ramaraju,

I am happy to learn that Visakha Cultural Federation will be felicitating Sri Subbarami Reddi on his being awarded "Man of the year" distinction from the Jyothi Weekly Magazine. Sri Subbarami Reddi has always been a distinguished patron of Art, Literature and Culture especially of the art of the Celluloid. He is a munificent donor for all worthy causes and a discerning critic of all forms of aesthetic expression. He is regarded with high regard and esteem by all section of the people. I send my warm greetings to him and also best wishes. I commend the Visakha Cultural Federation for organising this function.

With regards,

Yours sincerely,

(N.T.RAMA RAO)

To
Sri Achut Ramaraju,
President,
Visakha Cultural Federation,
Daba Gardens,
VISAKHAPATNAM.



Dear Sir Achuta Rama Raju:

I am very glad to know that Sri T.Subba Rami Reddy has been chosen as the man of the year by the readers of the Andhra Jyoti weekly. By choosing Mr. Subba Rami Reddy for the prestigious award, the readers of the weekly have honoured themselves.

It is not a surprise for me when I heard the readers choice, for Sri Subba Rami Reddy, whom I have been watching from close quarters for the past two decades, is a man of principles and devotion, dedicated to the uplift of the poor and the oppressed.

A selfless man as he is, Sri Subba Rami Reddy has been doing yeoman service to society by upholding the glorious Indian traditional, spiritual & cultural values.

I am sure the younger generation will take the cue from Sri subba Rami Reddy who has paved the way for making life worth living.

My hearty congratulations to Sri Subba Rami Reddy and I hope he will be an example for the young generation to come.

Jalagam Vengala Rao,
Union Industries Minister



RAJ BHAVAN,
HYDERABAD- 500041.
March 30, 1988.

MESSAGE

I am delighted to learn that the Visakha Cultural Federation is organising a function to felicitate Shri T.Subbarami Reddy on the conferment of the "MAN OF THE YEAR" award instituted by the Andhra Jyothi Weekly on the 10th April, 1988 at Visakhapatnam.

Shri T.Subbarami Reddy as a connoisseur of art and culture has shot into fame for combining the qualities of head and heart with the avowed objectives of promoting culture in its true sense. It is small wonder, therefore, that he has been rightly chosen for the award and richly deserves the acclaim and accolade of people from all walks of life.

I have great pleasure in extending my hearty congratulations to Shri T.Subbarami Reddy on the distinction conferred upon him and wish the felicitation function organised by the Visakha Cultural Federation every success.

(Kumud Joshi)



Phones: 63806 & 63937

RAMAKRISHNA MATH
Ramakrishna Math Marg
Domalguda
Hyderabad-500 029
Dt: 29-3-1988

To
Sri Achyuta Rama Raju
President
Visakha Cultural Federation
Visakhapatnam

My dear Sri Achyuta Rama Raju,

I am glad to be informed that you are celebrating the occasion in connection with the conferring of the Man-of-the-year Award by the Andhra Jyoti Weekly on Sri T.Subbarami Reddy on 10th April. I know Subbarami Reddy as a devotee of God and a lover and servant of man. He earns money through his industry and other ventures and spends it freely to help various humanitarian causes. This Award will only stimulate him to develop more devotion to God and more service to society.

I convey my love and best wishes to him on the occasion when you are honouring him.
With love and best wishes to you,
Yours in the Lord.

(SWAMI RANGANATHANANDA)









తెలుగింటి ప్రముఖులు మహాకవి శ్రీ శ్రీ, పి.వి.నరసింహారావు, ఎన్.టి.రామారావు, జనరల్ కె.వి.కృష్ణారావు ఇది వరకు ఈ విశిష్ట వ్యక్తి అవార్డునందుకున్నారు.

విశాఖపట్నంలో కళల పంట పండించి కనువిందు చేసిన కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి సాంఘిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక రంగాల్లోనే కాక విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రగతి పథంలో కొత్తపుంతలు తొక్కుతున్న ఈ విశిష్ట వ్యక్తికి నగరంలో 108 కళా సంస్థలు సుమాంజలి సమర్పించాయి

మాన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎన్నికయిన



కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి

10.4.1988 తేది సాయంత్రం విశాఖ రైల్వేస్టేడియం ఆవరణలో, కన్నుల పండుగగా జరిగిన కళాబంధు సన్మానోత్సవానికి హాజరై ఆశీర్వదించిన వారందరికీ మా వందనాలు తెలుపుకొంటున్నాము.







విశాఖ సాంస్కృతిక సమాఖ్య

గణపతిరాజు అచ్యుత రామరాజు (అధ్యక్షులు),
చిత్రకవి ఆత్రేయ (ప్రధాన కార్యదర్శి).

నెల్లూరు లబ్బొల్లు

విలేఖ్యకుడు

డాక్టర్ అలెగ్జాండర్

...రాష్ట్ర గవర్నరుగా డాక్టర్ పి. సి. అలెగ్జాండర్ రేపు (16 తేదీ) సాయంత్రం ... 5.30 కు నెల్లూరు చేరుతారు; 6 గంటలకు కాలేజీ విద్యార్థుల సభలో ప్రసంగిస్తారు; ... రాత్రి నెల్లూరు ...

17 తేది ఉదయం 9.30 కు మద్రాసు ప్రయాణం. ఇది 'తెలుగు సమాచారం'.

అర్జంటు రాక

మాజీ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 24 తేది అర్జంటుగావచ్చి పోతో వున్నారు. ఆ రోజు ఉదయం హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో దిగుతారు; ఒంటి గంటకు కోటకుపోయి ... సా. 6.30 కు అక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తారు. 25 పొద్దున్నే రేణిగుంటనుండి విమానంలో హైదరాబాదు తిరిగిపోతారు.

ఈ హడావిడి రాకపోకలకు ఏదో పెద్ద రాజకార్యమే కారణంగా వుండాలి!

గూడూరు యువకులు నయం!

నెల్లూరు కాంగ్రెస్ మునిసిపల్ కౌన్సి... ఎవరికి వారేగా ... అధ్యక్షులుగా వ్యవహరిస్తుండగా; గూడూరు యువ కాంగ్రెస్ ... పెంపొందించుకుంటూ, ... ప్రదర్శించుకుంటూ, ... సంస్థ ప్రతిష్ఠను ... కీర్తిని పెంచుకుంటున్నారు.

హైదరాబాదులో వుండికూడా ఆ మధ్య ... అరుదుపెట్టుకొట్టారు. మొన్న 13 తేది జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ... పి. టి., ... కమిటీలు రెండిటినీ పూర్తిగా చేజిక్కించుకున్నారు.

గూడూరు కౌన్సిల్ కాంగ్రెస్ నాయకులను మనసారా అభినందిస్తున్నాము.

నీటిమట్టం

సోమశిల (6 తేది)	6.46 టి.ఎం.సి.
కనిగిరి రిజర్వాయరు	20.2 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	3.2అ.
నెల్లూరు చెరువు	13.17 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకులుపుట్టి (క్రొత్తవి)	1650.00
మసూరి	2000.00
ఐ. ఆర్. 20	1600.00



14 తేది మైపాడు ఉప్పు సత్యాగ్రహంలో జె. కె. రెడ్డి, దదలవాడ కృష్ణమూర్తి వగైరా యువకులు

(7 వ పేజి తరువాయి)

క్రమబద్ధతనుచూసి సంతోషంతో తబ్బిబ్బైపోయినట్లున్నారు. దీనొక చరిత్రాత్మకమైనరోజుగా అభివర్ణించారాయన రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎటువంటి పోరాటాలనైనా జరపగలరన్న విశ్వాసం, ఈ కార్యక్రమం చూసినతర్వాత తనలో కల్గిందని, తమలాంటి వాళ్ళింకా పదవుల్లో వున్నారంటే అది తమ గొప్పతనంకాదు, కాంగ్రెస్‌సంస్థ విశిష్టతేనని, తిరిగిరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. కాషాయాలు కట్టుకొని ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చినవ్యక్తి, ప్రజలకు జూడిదే మిగిల్చాడనిఅన్నారు.

ఆయన బెజవాడ గోపాలరెడ్డి, సజీవులుగా వున్న ఇతర ఉప్పు సత్యాగ్రహులను సన్మానించారు.

గోపాలరెడ్డి ప్రసంగం ఉదాత్తంగా వుండింది. ఇప్పుడు జరిగిన సన్మానం నాకుకాదు, నేను సత్యాగ్రహం చేసినాదానికి ప్రతిఫలంగా ఉన్నతపదవులు అనుభవించాను. కానీ నాతోపాటు సత్యాగ్రహంచేసి, జైళ్ళకుపోయి ఊరు, పేరు లేకుండా స్వర్గస్థులైన అమరులు వేల సంఖ్యలో వున్నారు. వారందరి గౌరవ సూచకంగా, వారితరపున నేనీ సత్కారం అందుకుంటున్నాను అన్నారాయన. ఎంతో విశాలహృదయంతో ఆయన పల్కిన పల్కులు, శ్రోతల కళ్ల చెమర్చేట్లుచేశాయి.

ఉప్పుయాత్రకు చిహ్నంగా మైపాడు తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి సత్రాల్లలోనే పండిన ఉప్పును పంచదక్షిణ ... అందరికీ పంచారు. మొత్తంమీద ఉదయంనుంచి సాయంత్రంవరకు కార్యక్రమాలన్నీ గంభీరంగా, హృద్యంగా, కాంగ్రెస్ ప్రతిష్ఠను ఇనుమడింపజేసే విధంగా జరిగాయి. ఇన్ని కార్యక్రమాలను రూపకల్పనజేసి అవిరామంగా పర్యవేక్షించిన జనార్దనరెడ్డి కార్యదక్షత, కార్యదీక్ష అందరి ప్రశంసలను అందుకున్నాయి.

చివరి కార్యక్రమంగా, ఈ మైపాడు ఉప్పుయాత్రకు శాశ్వత చిహ్నంగా ఒక స్తూపం నిర్మింపజేసిన శ్రీ గనుపాటి రామచంద్రారెడ్డి నెల్లూరులోని ... కమ్మటి విందు చేశారు. సాయంత్రం శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, కళ్యాణమండపంలో ... తేనీటి విందు ఇచ్చారు. ☆



14 తేది నెల్లూరు నగరవీధులగుండా సాగిన వుత్సవం ముందువరుసలో నాయకులు - గౌస్‌మొహిద్దీన్, డాక్టర్ వి. సుందరరామిరెడ్డి, జనార్ధనరెడ్డి, వెంగళరావు, బెజవాడ గోపాలరెడ్డి, కె. వి. సుబ్బారెడ్డి ప్రభృతులు.

"ఉప్పుచేదాము పదండి..."

(మొదటి పేజీ తరువాయి)

దరూ ఒక వేదికమీద చేరడం; అన్యోన్యంగా, ఐకమత్యంగా, అన్నదమ్ములుగా మెలుగుతున్నట్లు, మెలగనున్నట్లు ప్రజలకు అభిప్రాయం కల్గించటం. అది తాత్కాలికమా శాశ్వతమోగాని ఆ సమైక్యతా ప్రభావం కాంగ్రెస్‌పట్ల ప్రజలలో సద్భావాన్ని అమితంగా పెంచింది; ప్రజలు కాంగ్రెస్ నుండి ఆశిస్తున్నది ఈ ఐక్యతే ననిపించింది. కాంగ్రెస్‌వాదులందరినీ ఒక వేదిక మీదకు చేర్చి, ఒక త్రాటిమీద నడిపించినవారు శ్రీ జనార్ధనరెడ్డి. అందువల్లనే బహిరంగ సభలో శ్రీ వెంగళరావు, ఆనం సంజీవరెడ్డిగారలు ఈ ఐక్యతను సాధించిన

"నెల్లూరు దండి" మైపాడులో పరవళ్ళుత్రొక్కిన ఉత్సాహం-పరవశించిన నాయకులు

జనార్ధనరెడ్డిని ఘనంగా అభినందించారు.

మేగోర్ 'తో సెల' బ్రేక్‌ఫాస్ట్‌తో అనాటి కార్యక్రమం ప్రారంభమైంది. రాజారావు పార్టీ యువతీయువకులు 'జండావుంచా రహే హమారా' పాట నేపథ్యంలో వినిపిస్తూ, రక్తాన్ని పొంగిస్తుండగా ఇందిరాభవనంలో శ్రీ వెంగళరావు త్రివర్ణ కేతనాన్ని ఎగురవేసి వినీలాకాశంలో రెపరెపలాడించారు. గోపాలరెడ్డి, జనార్ధనరెడ్డి, జె. కె., సంజీవరెడ్డి, పెళ్లకూరు వగైరా వందలాది గాంధీ టోపీ, త్రివర్ణపట్టీ వల్లెవాటు ధారులు వందన స్వీకారంచేశారు. తర్వాత ఇందిరా భవనంలో సభ. అనాటి ప్రాముఖ్యతనుగూర్చి జనార్ధనరెడ్డి ప్రారంభోపన్యాసం, జి. కాం. అధ్యక్షుడు కె. వి. సుబ్బారెడ్డి లఘుస్వాగతం, వెంగళరావు- గోపాలరెడ్డిగారల సంక్షిప్త ప్రసంగాలు. అనంతరం నెల్లూరు నుండి మైపాడుకు పాదయాత్రన చేరే బృంద నాయకులు జె. కె., చదలవాడ కృష్ణమూర్తిగారలకు వెంగళరావుగారు కాంగ్రెస్ జండాను, జ్యోతిని అందించారు. సభ పూర్తి అయి నాయకులు, కాంగ్రెస్ వాదులు, వారితోటి ప్రజలు రోడ్డునబడ్డారు వుత్సవంగా నడవడానికి.

ఉత్సవానికి ముందు ఉప్పుసత్యాగ్రహ చరిత్రను రాసే శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి వ్యాఖ్యతో ఒక వాహనం సాగింది. కృష్ణారెడ్డి గొంతే వడి మైకులతో సమానం; మైకులో ఆయన ఎలుగెత్తిన కంఠంతో చక్కని మాటలతో వ్యాఖ్యానిస్తుంటే అంత పెద్ద ట్రంకురోడ్డే ప్రతిధ్వనించిపోయింది. తర్వాత వాహనంలో దేశభక్తి గీతాలను గళమెత్తి గానంజేసిన శ్రీ ఎం. రాజారావ బృందం; తొమ్మిదిమంది గాయనీగాయకులు, ఆరుమందితోకూడిన ఆర్కెస్ట్రా. మాతృభూమి తెల్లదొరలనము పంటి అనాటి స్వాతంత్ర్య గీతాలు మొదలు "సారే జహాఁసే అచ్చా" అనే నేటి జాతీయమైక్యతా ప్రబోధక పాటలు అలపిస్తుంటే శ్రోతల హృదయాలు ఆవేశంతో కదంతొక్కాయి, ఆనందంలో పరవశించాయి. ఆ తర్వాత నాదస్వరం, బ్యాండు వగైరా వాద్యసమ్మేళనపు వాహనం. ఆ తర్వాత నాయకుల పాదయాత్ర.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంగళరావు, 1930 మొదటి సత్యాగ్రహి బెజవాడ గోపాలరెడ్డి, కార్యక్రమ సారథి జనార్ధనరెడ్డి, సజీవంగానున్నవారిలో మరో పెద్దదు సత్యాగ్రహులు బొల్ల సుబ్బరామరెడ్డి, మేనకూరు పిచ్చిరామిరెడ్డి; ఆనం సంజీవరెడ్డి, జి. కాం. అధ్యక్షుడు కె. వి. సుబ్బారెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ సుందరరామిరెడ్డి, రామమోహనరెడ్డి, మాజీ ఎం. పి. మహిద్దీన్, వేమారెడ్డి తాళ్ళపాక రమాదేవి ... ...

... ... అక్కడనుండి వి. పి. విగ్రహం, ... విగ్రహం, ఆ పైన ... పేట, ... పేటవరకు ... ... పందుల ... సాగినట్లు సాగింది.

... గోపాలరెడ్డి గారు ఆత్మకూరు బస్‌స్టాండు వరకు నడచి వెనుదిరగగా, వెంగళరావు ప్రభృతులంతా ... సుబ్బరామిరెడ్డి గారితోసహా నవాబుపేట వరకు నడిచారు. ... సత్యాగ్రహ వాలావరణం ... ... ప్రయాస అన్పించనట్లులేదు.

అక్కడ నుండి మైపాడు ఉప్పు పాదయాత్ర దళం జె. కె. రెడ్డి, చదలవాడ కృష్ణమూర్తి నాయకత్వాన తమ నడకను కొనసాగించింది. 58 సంవత్సరములకు పూర్వంగా నెల్లూరు నుండి మైపాడు వరకు నడవడానికి 58 మందైనా దొరుకులారా అనుకుంటే అంజనేయులు తోకలాగా అ దండు 800 లకు పెరిగిపోవడం సంభ్రమాశ్చర్యాలు గొల్పే విషయం. అంతకంటే ముఖ్యమైన ప్రేలు వేసుకోవలసిన అంశం నవలాకులతోటలు నారాయణరెడ్డిపేట మొదలు మార్గమధ్యంలో ప్రతి గ్రామం వద్ద ఈ పాదయాత్ర బృందానికి వందల మంది స్త్రీ పురుషులు పిరోచిత స్వాగతం చెప్పడం; నారికేళోదకంతో శీతలపానీయాలతో సత్కరించటం అపూర్వమైన విషయం. పాదయాత్ర బృందంలో మాజీ శాసనసభ్యుడు శ్రీ సి. వి. శేషారెడ్డి కూడా వున్నారు; మైపాడుకు చేరేసరికి ఆయనకాళ్ళు బొబ్బలెత్తాయి, మనిషి సగమయ్యారు; స్కూటర్‌లో తుర్రుమని పరుగుతీయడం కాదు గదా!

దండియాత్ర బృందానికి వెంగళరావు, గోపాలరెడ్డ్యాదులు మైపాడులో స్వాగతం చెప్పారు. అప్పటికే సభావరణం జనార్ణవమైపోయి వుండింది. కాంగ్రెస్ సంస్కృతిని ప్రతిబింబిస్తూ నిర్మించిన వేదికపై ఉప్పుసత్యాగ్రహ కాలంనాటి పరిస్థితులను వర్ణించే "ఉప్పు చేదాం పదండి..." ఉత్తేజకరమైన పాట నేపథ్యంలో అలపిస్తుండగా అందరూ ఆసీనులైనారు. జనార్ధనరెడ్డి భావోద్రేకంలో ఊగిపోతూ, కాంగ్రెస్ వైభవం, కాంగ్రెస్ సంస్కృతులను పునరుజ్జీవింపచేయడానికి ఈ దండియాత్ర తోడ్పడిందన్నారు. వెంగళరావుగారిని పొగడ్తలతో ముంచెత్తారు. చదలవాడ కృష్ణమూర్తిలో నటించిన అలసట మచ్చుకైనా కన్పించలేదు. దారిపొడవునా తమకు పట్టిలిచ్చిన స్వాగతం, ఆత్మీయత చూస్తుంటే కొండంతబలం వస్తున్నదని ... ... స్వాతంత్ర్య పోరాటానికి ఈ యాత్ర స్ఫూర్తినిస్తే, అనాటి రాష్ట్రి ప్రతులు ... ... ఉత్తేజం కల్గిస్తున్నాయన్నారు జె. కె. రెడ్డి.

వెంగళరావు, ఉదయం నుండి జరుగుతున్న కార్యక్రమ సరళిని, అందులోని

—కొరవ 6 వ పేజీలో

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నెల్లూరు సిటీ-II గ్రామంలో మాకు హక్కు అనుభవముగల పెంకుటిల్లు, దానికి అనుకొని యున్న మాగాణి 816/1-2-A సర్వేనంబరుగల 38 సెంట్లు భూమి 1955 సంవత్సరం 11 నెల 28 తేది స్వర్గీయ సాదా యానాదయ్యగారి ద్వారా మాకు సంక్రమించినది. సదరు ఆస్తిని ఎవ్వరూ అమ్మకం, ఐదుమానం ఇతర ఏ విధమైన పరాధీనములు చేసినను చెల్లనేరవు.

సాదా శ్రీనివాసులు
తంజావూరు సుబ్రహ్మణ్యం
తంజావూరు కృష్ణయ్య

గూడూరులో ఇండ్ల స్థలం

గూడూరు పలయానందపురం డి.ఎస్. రెడ్డి బంగ్లాకు ఎదురుగా 48 అంకణాల ఖాళీస్థలం అమ్మబడును.

కె. పద్మావతి
6/2792, రామలింగాపురం-నెల్లూరు

గండవరం సౌత్ గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

కొడవలూరు మండలం, గండవరం సౌత్ గ్రామపంచాయితీకి 1988-89 సంవత్సరమునకు వీధి విద్యుత్ దీపములకు కావలసిన 4 అ. ట్యూబు లైట్ల సెట్లు చౌకులు, స్టార్టర్లు, వైరు, 40 W ట్యూబు బల్బులు, హోల్డర్లు వగైరాలు సరఫరా చేయుటకు ISI మార్కుగల కంపెనీల అథరైజ్డు డీలర్లనుండి టెండర్లు 22-4-88 తేది మధ్యాహ్నం 2 గం॥ లోపల కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు 3 గం. లకు పంచాయితీ ఆఫీసువద్ద తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనివేళలలో తెలిసికొనవచ్చును.

టెండరు డిపాజిట్టు రు. 50/-లు

-మారంరెడ్డి చంద్రశేఖర రెడ్డి
కాటాకులదిన్నె సర్పంచ్

ప్రకటన

నెల్లూరు భక్తవత్సలనగర్, టీచర్స్ కాలనీలో లేట్ వి. మోసెస్ తాలూకు సర్వే నెం. 451 ప్లాట్ నెం. ఎ. ప్లాటు నెంబరు 146 గల ఇంటిస్థలము సదరు వి. మోసెస్ గారి కుమారుడు వి. స్వామిదాసుగారి వద్ద నుండి కొనుగోలు చేయదలచుకొని యున్నాము. సదరు ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ పత్రములు పోయినవి. సదరు ప్లాటుపై ఎవరికైనా ఎలాంటి హక్కులున్నను 25-4-88 తేది లోగా క్రింది అడ్రసుకు తెలుపుకొనవలెను. పైతేదీ తరువాత వచ్చు ఎలాంటి అభ్యంతరములకు మా జవాబుదారీ లేదు.

శివరామిరెడ్డి, S/o మొలకారెడ్డి

టీచర్స్ కాలనీ భక్తవత్సలనగర్

నెల్లూరు-4.

In the court of the IVth Additional District Munsif Nellore

E P No. 212/87

O S No. 643/84

గట్టి కొండయ్య — పిటిషనర్.

కావలిరెడ్డి వెంకటరమణారెడ్డి - రెస్పాండెంట్

జె.డి.ఆర్ తాలూకు దిగువ ఉదహరించిన స్థిరాస్తులకు హైకోర్టు ఆవరణలో 2-5-88 తేది పగలు గం. 10-30 నిముషములకు వేలం వేయబడును. పాటదారులు పాల్గొనవచ్చును. షెడ్యూలు

నెల్లూరు జిల్లా మరియు రిజిస్ట్రేషన్, సబ్ రిజిస్ట్రేషన్ ఇందుకూరుపేట కోవూరు బిట్-1 గ్రామములో గల మాగాణి భూముల వివరం.

పట్టానెంబరు	సర్వే నెంబరు	విస్తీర్ణము
50	1136-ఎ	ఎ. 0.18
101	1136-బి1	,, 2.28
297	1136-బి2	,, 2.00
101	1169-బి	,, 0.10
,,	1169-సి	,, 0.04
,,	1136-సి	,, 0.06
		ఎ. 4.68

D.H.R. Value Rs. 25000-00

K. Rajagopal Reddy,
D.H.R's Advocate.

శివారెడ్డి పద్యాలు

దీపికలు

[illegible] కాలం, దీపికలు నన్ను
[illegible]
[illegible]
[illegible] గర్జ పెడుగు!

పదులు సూర్లవేల పద్యాలు వ్రాయుచు
ఆకాశకర్కగాదు, సుధలు [illegible]
[illegible]
అభ్యసిత్వభోగపు [illegible] రవిగారు!

నేదురుమల్లి

[illegible]
మాజీమంత్రి నేదురుమల్లి తిరిగి
[illegible]
తిరుగలేదు కవిని [illegible]!

సినీతార జమున

ఎంతోకాలమైంది [illegible]
కవినినేను నిన్ను [illegible],
ఏనుతిరిగి నిన్ను [illegible]

[illegible]

[illegible] నన్ను [illegible]
[illegible]
[illegible]
కవిని నన్ను [illegible]!

ప్రశ్న - జవాబు

[illegible] బైస్కోపు
[illegible]
అన్ని [illegible]
[illegible]!

[illegible] బైస్కోపు
[illegible]
[illegible]
[illegible]!

[illegible]
[illegible]
ఎట్ల [illegible]
పిచ్చిలక్ష్మీ కవిని [illegible]!

రాష్ట్ర కాంగ్రెస్ మూడుముక్కలైంది

(హైదరాబాదు లేఖ)

(1 వ పేజి తరువాయి)

[illegible] వార్తలు [illegible] తో వస్తుంటే, పార్టీకి నష్టం కలుగుతుందని అధిష్టానవర్గం సీనియర్ నాయకులతో అన్నారని వినికిడి. తమనుకొనసాగించటం గాని, లేక మరొకరిని నియమించటంగాని వెంటనే జరగాలని ఆయన గట్టిగా చెప్పటంతో తొలగించే ప్రతిపాదన లేదని, అన్నివర్గాలను కలుపుకొని పి. సి. సి. ని పటిష్ట-చేయాలని అధిష్టానవర్గం సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఇందుకనుగుణంగానే శ్రీ వెంగళరావు వ్యవహారశైలిలో ఇటీవల మార్పు కనిపిస్తున్నది. మాజీ ముఖ్యమంత్రులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ విజయభాస్కరరెడ్డి లతోపాటు పార్టీలోని అన్ని వర్గాలవారిని, ముఠాలవారిని కలుపుకొనిపోవాలని, క్రమశిక్షణను, ఐక్యతను సాధించడంద్వారా శ్రీ రామారావును ఢీకొని [illegible] పట్టిని తీరులామని ఆయన అంటున్నారు. విద్యుత్ కోత, దిగజారుతున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, శ్రీ రామారావుపై [illegible] అవినీతి ఆరోపణలు, తెలుగుదేశం పార్టీలో తీవ్రమవుతున్న అసంతృప్తి [illegible] కారణాలవల్ల [illegible] కాంగ్రెస్ విజయం తథ్యమని ఆయన ధీమా వ్యక్తంచేస్తున్నారు. [illegible] శ్రీ రామారావును ఇంటికిపంపి [illegible] అయన లో [illegible] కనిపిస్తున్నది.

అయితే అధిష్టానవర్గం స్వేచ్ఛను ప్రసాదించినప్పటికీ శ్రీ వెంగళరావు పార్టీలోని అన్ని వర్గాలవారిని కలుపుకొని రాగలరా అనేది ఒక పెద్ద ప్రశ్న. కాంగ్రెసును పట్టి పీడిస్తున్న అసమ్మతి జాడ్యం, [illegible] పోయేదికాదు. 90 శాతం [illegible] సభ్యులున్న కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి, శ్రీ వెంగళరావు అధ్యక్షతలో ఉన్న పి. సి. సి. కి మధ్య తీరని అగాధం ఏర్పడింది. ప్రతిపక్షనాయకుడిగా ఉన్న శ్రీ జానారెడ్డికి లెజిస్లేచర్ పార్టీపై పట్టు అంతంతమాత్రమే. లెజిస్లేచర్ పార్టీలో అత్యధికులు శ్రీ విజయభాస్కరరెడ్డి వర్గంవారు కాగా శ్రీ జానారెడ్డి, శ్రీ గోవర్ధనరెడ్డి, [illegible] శ్రీ చంద్రశేఖర్ రెడ్డి (దక్కన్ క్రానికల్) ఒక వర్గంగా వ్యవహరిస్తున్నారు. వీలావాల పి సి సి ని కూడా పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్ర కాంగ్రెస్ మూడు వర్గాలుగా చీలిపోయింది. అయితే శ్రీ వెంగళరావును వ్యతిరేకించడానికిమాత్రం రెండువర్గాలు ఒక రాగం ఆలాపిస్తాయి.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని విజయభాస్కరరెడ్డి వర్గంవారు గతసారి, తిరిగి ఆయనకు రాజ్యసభ టిక్కెట్టుకోసం ఎంతో ప్రయత్నించి విఫలమయ్యారు. ఇందుకు కారణం శ్రీ వెంగళరావేనని వారు ఆగ్రహంతో [illegible] తొక్కుతున్నారు. తాజా వర్తమానం ప్రకారం శ్రీ వెంగళరావు ఎన్నికల వరకు పి. సి. సి. పదవిలో ఉండవచ్చునని తెలుసుకొని వారు అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. ఇదిలా వుండగా శ్రీ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి స్పీకర్ తో తగాదా పెట్టుకొని సభనుండి సస్పెండ్ కావడంపట్ల కాంగ్రెస్ లోని కొందరు సంతోషంగాలేరు. ఇందువల్ల పార్టీకే నష్టంజరిగిందని వారుఅంటున్నారు. వెంగళరావు స్థానాన్ని పటిష్టంచేయడంతో నిస్పృహచెంది ప్రధానిదృష్టిని అధిష్టానవర్గం వారిదృష్టిని ఆకర్షించేందుకు శ్రీ రాజశేఖర్ రెడ్డి [illegible] పాల్పడ్డారని కాంగ్రెస్ లోని మరోవర్గంవారు అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్ లో అసమ్మతి పోవడం, క్రమశిక్షణ నెలకొనడం కలలోనిమాట అని, ఒకవైపు శ్రీ ఎన్. టి. ఆర్. పలుకుబడి ప్రజల్లో క్షీణిస్తున్నకొద్దీ, ముఖ్యమంత్రిగా తామంటే తాము రావచ్చునని భ్రమపడి ఒకరినొకరు నరుక్కునే పద్ధతిని మావాళ్లు

నెల్లూరు సంగతులు

(4 వ పేజి తరువాయి)

శ్రీ ఆర్. శేషయ్య, కోశాధికారిగా శ్రీ ఎల్. సుబ్బారావు ఎన్నికైనారు.

ధర్మ పరిరక్షణ

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రంగనాయకస్వామి ఆలయంలో ధర్మపరిరక్షణసమావేశం మొన్న 3 తేది జరిగింది. మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు జి. పురుషోత్తం, జి. కల్యాణి, కె. పెదస్వామి, కె. భాస్కర్ లుపాల్గొని ఆలయంలో భక్తుల సౌకర్యార్థం కొన్ని సూచనలు చేశారు. గోదాదేవి మండపం, చిత్రకూటంలలో మార్పులుచేసి సౌకర్యాలు పెంచాలన్నారు.

రామిరెడ్డి జయంతి

స్వర్గీయ దువ్వూరి రామిరెడ్డి జయంతి సభ సాహిత్య సదస్సు ఆధ్వర్యంలో మొన్న 9 తేది మహిళా గ్రంథాలయంలో డాక్టర్ జెట్టి గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగింది. "అరవిందుడు మాస్టర్ - సి.వి.వి. గార్ల పూర్ణ సత్య యోగము" అను గూర్చి ఆంధ్రప్రభ దినపత్రిక అసిస్టెంట్ ఎడిటర్ శ్రీ శాస్త్రి ప్రసంగించారు. అరవిందుని ఆకాశానికి ఎత్తేశారాయన తన ప్రసంగంలో. ఈ శతాబ్దంలో యోగంలో మహా విప్లవాన్ని తెచ్చిన మహనీయుడని, సాంప్రదాయసిద్ధమైన యోగవిధానంలో అనేక మార్పులు తెచ్చిన రమణ మహర్షి, మాస్టర్ సి. వి. వి. గార్ల కోవకు చెందినవారని అభిభాషించారు. గోపాలరెడ్డిగారిచే రామిరెడ్డిగారి పేరిట సన్మానం స్వీకరించారు. సాహిత్యసదస్సు స్థాపకాధ్యక్షుడు శ్రీ గోసుకొండ వెంకటసుబ్బయ్య స్వాగత వందనాలాచరించారు.

పంచాంగం

20 తేది గురుపౌర్ణమి ప్రారంభము

21 తేది గురువారం ఆదిశంకరుల జయంతి

22 తేది శుక్రవారం రామానుజ జయంతి

16 తేది శని అమావాస్య సా 5-08 గం వ

వైశాఖమాసము

17 ఆది పాడ్యమి సా 3-25 గం. వ.

18 సోమ విదియ సా 2-45 గం. వ.

19 మంగళ తదియ ప 1-48 గం. వ.

20 బుధ చతుర్థి ప 1-10 గం. వ.

21 గురు పంచమి ప 2-00 గం. వ.

22 శుక్ర షష్ఠి ప 2-30 గం. వ

—స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఏ.



"[illegible]"లో ముచ్చర్ల అరుణ

చిలిపినవ్వుల 'చిన్నోడు పెద్దోడు'

ప్రేమకు బద్ధులను, ఆదర్శాలు [illegible] ఈ చిత్రంలోని పాత్రల ద్వారా చూపించారు. సున్నితమైన హాస్యానికి ప్రాధాన్యత ఇచ్చే ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు ఈ చిత్రానికి దర్శకత్వం నిర్వహించారు. ఈ ఇద్దరు హాస్యబ్రహ్మల మేలి కలయికలు విసిరిన హాస్యపు జల్లు ఈ చిత్రం. హాస్యం ఎప్పటికప్పుడు కొత్తగా వుండేట్టు ఎంతో జాగ్రత్త తీసుకున్నారు. అందువల్లనే చిత్రం చూస్తున్నంతసేపూ హాయిగా నవ్వుకోవచ్చు.

ఈ చిత్రకథ పూర్తిగా పల్లె వాతావరణానికి చెందింది. ప్రకృతి దృశ్యాల వర్ణనల మధ్య పల్లె వాతావరణం ఆహ్లాదకరంగా చూపబడింది. కేవలం హాస్యమే కాకుండా, కొంత ప్రేమకథను, కొంత సెంటిమెంట్‌ను కలిపి ఈ చిత్రానికి ఒక పత్రకమైన రూపాన్నిచ్చారు.

తమిళంలో మంచి విజయం సాధించిన "చిన్నతంబి, పెరియతంబి" ఆధారంగా "చిన్నోడు - పెద్దోడు" చిత్రం రూపకల్పన జరిగింది. సామాన్యంగా గ్రామాల్లో ఇద్దరు అన్నదమ్ములను ముద్దుగా ఇంట్లోవాళ్ళు "చిన్నోడు-పెద్దోడు"గా పిలుస్తుంటారు. ఇక పూర్వాపరాలు అదే జమీన (ప్రతాపరెడ్డి) జాగా తన్ని మాటరిరి ఇస్తిలో వుంటారు. కూతుర్ని (కుష్బూ) ఆ ధనవంతుల అబ్బాయికిచ్చి పెళ్ళి చేసేందుకు ఆ అమ్మాయిలోంటి ముసలామెని పూరికి వస్తారు. ఆ అమ్మాయిని తన మనుమడికిమ్మని అడుగుతుంది ఆమె. అమ్మాయికి చిన్నోడు - పెద్దోడు అంటే ఇష్టం లేదు. అందువల్ల ఆ అమ్మాయిని ధనవంతుల అబ్బాయికే ఇచ్చి పెళ్ళి చేసేందుకు నిశ్చయిస్తారు తండ్రి. ఇంతలో పరిస్థితులు తారుమారవుతాయి. అమ్మాయి తండ్రి, తల్లి చనిపోతారు. అమ్మాయిని ముసలమ్మ ఆదరిస్తుంది. ఈ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకోను, చిన్నోడు-పెద్దోడు పోటీ పడతారు. ఇద్దరి మధ్య ఈర్ష్య పెరుగుతుంది. ఒకరు చేసిన నేరానికి మరొకరు జైలుకి వెళ్తారు. ఒకరికోసం మరొకరు త్యాగం చేస్తారు. ఇలా జరుగుతుంది కథ.

సమీక్ష : గ్రిద్దలూరు గోపాలరావు

చిన్నోడు - పెద్దోడు పాత్రలు ఆంగ్ల చిత్రాల్లో హాస్యానికి మారుపేరైన లారెల్, హార్డీలను గుర్తుచేస్తాయి. వారిలోని అమాయకత, అవకతవకలు, చిన్నోడు-పెద్దోడు పాత్రల్లో చొప్పించి హాస్యానికి చక్కగా ఉపయోగించుకున్నారు దర్శకుడు. కాని ఈ పాత్రల అమాయకత్వానికి సగంలోనే తిలోదకాలు ఇచ్చేసి, మామూలు తెలుగు సినిమా కోరడలోకి తిప్పేశారు. ఈ రెండు పాత్రలను అమాయకంగా చూపినంతవరకు ఎంతో స్వాభావికత, సరసత కనిపించాయి. ఉన్నట్టుండి ఈ పాత్రలను తెలివిమంతులుగా, ఒకరినొకరు అనుమానించుకునే వ్యక్తులుగా, హంతకులుగా చూపటంతో సహజత్వాన్ని పిల్లెత్తుకపోతుంది. కృత్రిమత్వం స్థానం ఏర్పరచుకుంటుంది. ఇది పెద్ద లోపం.

చిన్నోడు (రాజేంద్రప్రసాద్) పెద్దోడు (చంద్రమోహన్) తల్లిదండ్రులు చనిపోవటంతో వారి అమ్మమ్మ (నిర్మల) చాటున పెరుగుతుంటారు. ఇద్దరూ అమాయకులు, మంచిమనసు, సంస్కారం అబ్బినవారు. అమ్మమ్మ కుమారుడు

చిన్నోడు-పెద్దోడు పాత్రలను అమాయకంగా లారెల్ అండ్ హార్డీ పాత్రల పంథాలో నడిపిన విధానం బాగుంది. ఇందుకోసం దర్శకుడు చాలా కష్టించాడనే చెప్పాలి. చిన్నోడు - పెద్దోడు పాత్రలు చిత్రానికి ప్రాణంపోశాయి. ఈ రెండు పాత్రలకు రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్ సరిగ్గా సరిపోయారు. ఈ పాత్రల, ఈ పాత్రధారుల ప్రాధాన్యాన్ని, అమ్మమ్మ పాత్రధారిణి నిర్మల నిలబెట్టిందని గట్టిగా చెప్పాలి. ఈమధ్య రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్ కాంబినేషన్ చిక్కని హాస్యం చిలికిస్తూవుంది. కుష్బూ

—తరువాయి 11 వ పేజీలో

తానుకృష్ణదేవరాయులట- పేదల సేవకు సినిమాలే స్ఫూర్తిఅట!

(మద్రాసు సినిమావార్తలు)

"శ్రీ కృష్ణదేవరాయలు పటి నాకు [illegible] ఎంతో ప్రీతి. ఆ మహారాజావారికి ఒక పూర్తి ప్రాముఖ్యత ఇచ్చి పోషిస్తాను," అని ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ఇటీవల మద్రాసులో జరిగిన చిత్ర ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగించినప్పుడు సభలో అక్కడక్కడ నవ్వులు వినిపించాయి. ఆస్థాన కవి వగైరా పదవులను రద్దు చేసిన ఆయన తనను తాను కృష్ణదేవరాయలుతో పోల్చుకోవడం హాస్యాస్పదమే. అంతేకాదు; ఆ సభలోనే ఆయన "నేను పేదల సేవకు అంకితం కావడానికి కారణం సినిమారంగం అందించిన స్ఫూర్తి. నేను నటించిన మూడు వందల పైబడిన చిత్రాలలో ఎక్కువగా పేదవాళ్ల పాత్రలు నిర్వహించాను. ఆ ప్రేరణతోనే ఎంపిక పద్ధతులు, నాగరికతకు దూరంగా ఉన్న ప్రజల ప్రగతికి కంకణం కట్టుకున్నాను. అందుకే మన రాష్ట్రంలో పేదల అభ్యుదయానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టాను" అనడంమూడా కాస్త అతిశయంగా తోచింది కొందరికి.

మొత్తంమీద ఎ.టి.ఆర్. చిత్ర రంగానికి 'ప్రసాదించిన' రాయితీలు, సబ్సిడీలు ఎంతో లాభదాయకంగా ఉంటుందనే భావిస్తున్నారు. చాలామంది నిర్మాతలు ఒక సినిమా ప్రముఖుడు మాత్రం "ఇల్లలుకగానే పండుగ కాదు" అని ఒక్క ముక్కలో తన అభిప్రాయాన్నిచ్చారు. ముందేం జరుగుతుందో చూద్దాం.

మద్రాసు సభలో ఎన్టీఆర్ ప్రగల్భాలు

"మురళీకృష్ణుడు" త్వరలో వస్తున్నాడు

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్ సంస్థకు ప్రేక్షకుల్లో ఓ ఇమేజ్ ఉంది. ఆ ఇమేజ్‌ని మొదట్నుంచీ అలాగే కాపాడుకొస్తున్నాడు నిర్మాత ఎస్. గోపాలరెడ్డి. ఈయన తాజా చిత్రం "మురళీకృష్ణుడు"కి ఏప్రెల్ 1 నుంచి 7 వరకు ఊటీలో మూడు పాటలను అక్కినేని నాగార్జున, రజనీల మీద చిత్రీకరించారు. దీంతో మొత్తం షూటింగ్ పూర్తయింది. నాగార్జున, రజని, మోహన్‌బాబు, షావుకారు జానకి, కుయిలీ, వై. విజయ, చంద్రిక, థప్, జుట్టు నరసింహం, ఏచూరి తదితరులు నటించారు. మాటలు గణేష్ పాత్రో, పాటలు : డాక్టర్ సి. నారాయణరెడ్డి, సంగీతం : కె.వి. మహదేవన్, కెమెరా : కె.ఎస్. హరి, ఆర్ట్ : కె. రామలింగేశ్వరరావు, స్టంటు : సాహుల్, డాన్సులు : శివసుబ్రహ్మణ్యం, డైరెక్షన్ : కోడిరామకృష్ణ.

హైదరాబాదులో భవనాల ఖరీదు ఎక్కువైంది!

తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రకటించిన రాయితీలవల్ల తక్షణ ప్రభావం హైదరాబాదులోని ఇళ్ళమీద పడింది. బంజారాహిల్స్, ఫిలింనగర్ కాలనీ, స్టూడియోల పరిసరాలలో చాలామంది ఇళ్ళ అద్దెరేట్లు ఇదివరకటికన్నా చాలా ఎక్కువగా చెప్తు

—తరువాయి 11వ పేజీలో

కళ్యాణి ఫిలింస్ విలక్షణ చిత్రం 'పృథ్వీరాజ్'

"అంతిమ తీర్పు" లాంటి చక్కని చిత్రాన్ని అందించిన కళ్యాణిఫిలిమ్స్ వారి తదుపరి చిత్రం "పృథ్వీరాజ్" ఎంతో అద్భుతంగా ఉందని రమేష్ చూసినవారన్నారు. కృష్ణంరాజు, జయసుధ, గౌతమి, సుధాకర్, తులసీరాం, ప్రభాకరరెడ్డి, బాలయ్య, వీరభద్రరావు, వినోద్, ఈశ్వరరావు, హరిబాబు, జనర్థీ, ప్రసన్నకుమార్, వై. విజయ, డిస్కోశాంతి, మురళీమోహన్ నటించారు. మాటలు, దర్శకత్వం : కేరాల. నిర్మాతలు ఖర్చుకి వెనుకాడకుండా, ఏ విషయంలోనూ రాజీపడకుండా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందించారట. పోలీస్ ఆఫీసరుగా కృష్ణంరాజు నటన ఉన్నత శిఖరాగ్రాలను అందుకుందట. ఒకే మూసలో తయారైన చిత్రాలతో విసుగెత్తి పోయిన ప్రేక్షకులకు "పృథ్వీరాజ్" సంపూర్ణ సంతృప్తినిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ప్రకటన

నెల్లూరు వర్తక సంఘం వారు 14.3.1988 నాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో 87.87 సంవత్సరమునకు [illegible] 0.35 పైసలు [illegible] తీర్మానించారు.

పి. సత్యనారాయణమూర్తి, సెక్రెటరి.

• ఉత్తరక్రియలు •



నా భార్య

వద్దినేని వెంకటరత్నమ్మ

5-4-88 తేది దివంగతులైనారు.

పెద్దకర్మ నెల్లూరు బెక్కెమిట్టలోని మా స్వగృహమునందు 21-4-88 తేది జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

వద్దినేని బలరామానాయుడు-కుటుంబసభ్యులు

కోవూరు గ్రామ పంచాయితికి వస్తువుల సరఫరాకు

టెండరు ప్రకటన

ఆర్‌టిసి నెం. 48/88 — తే 18-4-88 ది

నెల్లూరు జిల్లా కోవూరు గ్రామ పంచాయితీకి ఈ క్రింది చూపబడిన వస్తువుల సరఫరాకు సీల్డు టెండర్లు తే 27-4-88 ది బుధవారము మధ్యాహ్నం 3 గంటలకు ఈ క్రింది సంతకముదారుచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరింపబడును. అదేరోజు హాజరైన టెండరుదార్ల సమక్షమున మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును. టెండరు వేయదలచినవారు టెండరు దినమునకు ముందు దినమున ధరావత్తు చెల్లించి రసీదు టెండరునకు జతపరచవలయును. మిగిలిన వివరములు ఆఫీసు పనిదినముల పనివేళలందువచ్చి తెలిసికొనవచ్చును.

వ. నెం.	వివరము	ధరావత్తు
1)	వాటరు సప్లయి కావలసిన జి.ఐ. సామానులు	రు. 100-00
2)	వాటరు సప్లయికి కావలసిన పి.వి.సి. సామానులు	రు. 100-00
3)	No 4 కుమార్ పంపుకు సంబంధించి విడిభాగములు	రు. 100-00
4)	వాటరుసప్లైకి సంబంధించి బోర్లు పెరికి మరల బోరువేయుట కూలీలతో సహా	రు. 100-00
5)	పరిశుభ్రతా సిబ్బందికి కొబ్బరచూపె, సబ్బులు సప్లయి చేయుట.	రు. 100-00
6)	4 అ॥ 40W ట్యూబులు మరియు 40W స్టార్చబల్బులు (250V) స్టార్టర్లు, చోకులు, స్టార్టరుహోల్డర్లు, M.V. ల్యాంపుబల్బులు, హోల్డర్లు మరియు ఇతర సామానులు (ఫిలిప్స్, క్రాంప్టన్, జి.ఇ.సి, H.M.T అధరైజుడు డీలర్లు మాత్రమే టెండర్లు దాఖలు చేయవలయును కంపెని అథరైజేషను సర్టిఫికేటు దాఖలు చేయవలయును.)	రు. 200-00
7)	స్టేషనరీ సామానులు	రు. 10[illegible]-00
8)	పబ్లిక్ హెల్తు సామానులు	రు. 100-00
9)	విద్యుత్ మోటార్లకు రీవైండింగు చేయుట	రు. 100-00
10)	పంచాయితీకి ఈ క్రింది కనపరచిన బాల్ బేరింగులు S.K.F, N.B.C కంపెనీలవి మాత్రమే సప్లయి చేయుట. (1) 63206 (2) 63308 (3) 63812 టెండ్లోవి ఒక్కొక్కటి	రు. 50-00
11)	దీరాజ మోటార్లకు సంబంధించి 30 HP ఇంపెల్లరు సప్లయిచేయుట, దీరాజ మోటార్లకు సంబంధించి 10H ఇంపెల్లరు సప్లయిచేయుట కావలు సైజు 7/20 కాయిలు 1-4 ,, 8/20 కాయిలు 1-4	రు. 50-00

టి. రమణయ్య

కార్యనిర్వాహణాధికారి



గూడూరు పోస్టల్ డివిజన్ క్రీడోత్సవాల సభలో పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్. వి. ఎల్. కాంతారావు, విజయవాడ అడిషనల్ పోస్టుమాస్టర్ జనరల్ ఎజి. బ్రహ్మానందం, డాక్టర్ సి. ఆర్. రెడ్డి, ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ పి. వాసుదేవరెడ్డి, ఎం. లోకనాథం.

పినాకినీతీరం

(2 వ పేజి తరువాయి)

పోయింది. మైపాడు ఉప్పుసత్యాగ్రహము, అనాటి విశేషాలు, ఈ నాడు తలపెట్టిన ఆ ఉద్యమ పునః ప్రదర్శన వార్తలు విశేషాలు రెండుమూడు వారాలపాటు జిల్లా రైతులో దండిగా ఇద్యాముగాని, ఆ స్తూపాన్ని, ఆ ప్రదేశాన్ని ముందే చూచివుంటే అంత ఉత్సాహం వుండివుండేది కాదేమో ననిపిస్తుంది. ముందుగా అక్కడకు పోనందుకు ఎంతో సంతోషపడుతున్నాను.

స్తూపం ఘనంగా గొప్పగా లేకనేది కాదు నా నిరుత్సాహనికి కారణం; ప్రస్తుతం ఆ స్తూపం కట్టినచోటు, దాని పరిసరాలు చరిత్రాత్మకమైన ఆ సంఘటనకు తగినట్లుగా లేవనేదే నా అభిప్రాయం. గోపాలరెడ్డిగారు "మైపాడు తీరం" శీర్షిక క్రింద వ్రాసిన కవితలో ఇట్లా అంటారు.

"1930 సం॥ ఏప్రెల్‌లో ఉప్పుపండించి సత్యాగ్రహము చేసిన చోటును చూదాము
కంచెచెట్లు బాగ ఎదిగివున్నాయి.
మేము తొడనే గుర్తించలేకపోయాము
ముసలాయనవచ్చి 'ఇదిగో ఇక్కడ
ఈ కొమ్మలమధ్య చూడండి' అనిచెప్పారు
అప్పటి విషయాలు జ్ఞాపకానికి ఉన్నాయా
నీవు స్వయముగచూచావా అని అడిగాను
అప్పుడు 18 సంవత్సరాలు నాకు
అక్కడినుండి కుండలతో సముద్రపు నీడతెచ్చి
ఈ పొలములో పొయ్యి అమర్చి ఉప్పు పండించారు.
... ...
ఇంకొక ముసలాయనతో పరిచయం చేశారు
ఆయనే అప్పటి సంగతులు చెప్పుచుంటారు
వయస్సు 98 ఏడులు అన్నారు
ఇంకెవరైనా ఉన్నారా, ఉప్పు పండించిన దినాలు
చూచినవాడు అని అడుగ, లేరనిచెప్పారు
55 సంవత్సరములకే ఊరు మారిపోయిందా
యువకులేనా కథలవలె వింటున్నారా అని
ఆశ్చర్యమేసింది"

మూడేళ్ళ క్రితం వ్రాసిన గోపాలరెడ్డి గారి ఈ కవిత ఇంకా నిజమేగావుంది; సందర్భోచితంగా ఇంతటితో ఆపుతున్నాను.

ఆ ముసలివాళ్ళిద్దరూ చూపించిన స్థలం వద్దనే స్తూపం నిర్మించాలనుకున్నట్లున్నారు కాని, ఆ ప్రదేశం ఎట్లావుందనిగాని, ఆ పరిసరాలెట్లా వున్నాయనిగాని పరిగణనకు తీసుకున్నట్లులేదు. ఖచ్చితంగా చెప్పాలంటే ఉప్పు పండించింది స్తూపం కట్టిన చోటకాదు, ఇంకొంచం ఉత్తరంగా కయ్యలో అని అక్కడివారి మాటలనుబట్టి తెలిసింది. అది నివాస ప్రదేశమైపోయి వుంది: ఇళ్ళు, పేడదిబ్బలు, గుంటమిట్టలతో నిండివుంది ఇప్పుడా ప్రదేశం. స్తూపం కట్టిన స్థలంకూడా ఆ ఇంటివారిదట; వారి అనుమతితో అక్కడ కట్టినట్లున్నారు. అంటే ఆ ఐదారడుగుల స్థలంకూడా స్తూపం స్వంతానిదికాదు; తిరిపం అన్నమాట. ప్రారంభోత్సవం కండ్లు జిగేల్ మనేట్లు జరగవచ్చు, మేళగా వుండవచ్చు. కాని తర్వాత ఆ స్తూపం గతి? ఆ స్థలం స్వంతదార్లు ఒకనాడు దానిని పడగొట్టి ఆక్రమించుకుంటే అడిగేదెవరు? ఆ స్తూపం దిమ్మెకుచుట్టూ పిడకలు గిడకలు కట్టుకుంటే అడిగే దిక్కేముంది? చుట్టూ వున్న దిబ్బలను ప్రారంభోత్సవంకోసంగా తాత్కాలికంగా తొలగించారనుకోండి; రేపు మళ్ళీ ఆ దిబ్బలు ఆ స్తూపంచుట్టూ ప్రత్యక్షమై, వాటిమధ్య అది కూరుకొనిపోదని నమ్మకమేమిటి? మైపాడులో సత్యాగ్రహ స్తూపం కట్టారని, దానికి కేంద్రమంత్రి వెంగళరావుగారు ప్రారంభోత్సవం చేశారని, దానిపై గోపాలరెడ్డిగారు కవనమే అల్లారని చదివి, ఆ చారిత్రక ప్రదేశాన్ని చూద్దామనే కుతూహలంతో పరాయి ప్రదేశాల వారెవరైనావచ్చి, దిబ్బల గబ్బులో బిక్కుబిక్కుమంటున్న దిక్కులేని ఆ స్తూపాన్ని చూచి ఏమనుకుంటారు? నమ్మండి నమ్మకపోండి. స్వాతంత్ర్య పోరాటాలను తలచుకుంటే హృదలు ఎట్లా పులకరిస్తుందో, ఆ స్తూపం ప్రదేశం నాకు అంత జుగుప్సను కల్గించింది!

అది ఉప్పు సత్యాగ్రహానికి చిహ్నంగా కట్టిన స్తూపమేకాని, ఎక్కడ పొయ్యిపెట్టి ఉప్పు కాచారో అక్కడే కట్టాలని ఏమీలేదు. ఉప్పుకాచిన ప్రదేశం నివాసప్రాంతంగా మారినప్పుడు, స్తూపనిర్మాణ స్థలాన్ని మార్చుకొని వుండవచ్చు. స్తూపాన్ని బకింగ్‌హాం కాలువదాటి సముద్రపు పవిత్ర జలాలతో పునీతం అయ్యేచోట, ఆ తీరాన నిర్మించివుంటే ఎంతో తగివుండేది, గొప్పగావుండేది, పర్యాటకులు చూడదానికి గంభీరంగా మనకు గర్వకారణంగా వుండేది. అట్లాకాదు, ఉప్పు పండించిన చోటనే నిర్మించడం సముచితంగా వుంటుందని భావించివుంటే, అక్కడే కయ్యలో నాలుగుసెంట్లు ప్రదేశంకొని, మెరకచేసి అక్కడ నిర్మించివుండే ఒకవిధంగా వుండేది. అక్కడ ఇక్కడకాకుండా పూరిగ్యాస్థలంలో అపరిశుభ్రమైన ఇరుకుప్రదేశంలో శాశ్వతంగా వుంచవలసిన చరిత్రనుదాచే ఒక స్తూపాన్ని నిర్మించారనేదే నా బాధ; ఆక్షేపణకాదు, ఆరోపణకాదు!

స్తూపం దారి శ్రీ గునుపాటి; మనిషి ఎంతస్పీడో దీన్ని అంతవేగంగా ఎప్పుడో కట్టించిపెట్టారు. యానవర్సీ కార్యక్రమాల్లో భాగం కావలసివుండినాటోలు ఇప్పటివరకు ఆవిష్కరణోత్సవం వాయిదాపడింది.

మునిసిపాలిటి

(3 వ పేజి తరువాయి)

చదం కోసం కాంగ్రెస్ కౌన్సిలరు శ్రీ వెంకటాచలం ఆ కాగితాలు బయటకులాగారు. వాటినిచూపి భాస్కర్ పదవి ఊడగొట్టాలని ప్రయత్నమట. ఛేర్మన్‌కూడా అందుకు తలఊపినట్లున్నారు. కమీషనరుకళ్ళు మూసుకుని నోటీసు జారీచేసిపారేశారు. మంచి, చెడ్డా ఆలోచనకూడా చేసినట్లు లేదు ఎవరూ!

బాలాజీనగర్‌లోని మునిసిపల్ క్వార్టర్సులో భాస్కర్ కుటుంబం చాలాకాలం నుంచి నివసిస్తుందట. 1988 నుంచి వారు బాడుగకట్టలేదు; పీడ కట్టించుకోనూలేదు. ఎలక్షన్ నామినేషన్లప్పుడు కట్టబోతే కూడా కట్టించుకోలేదట. వెంకటాచలం పత్తిడిపై ఏప్రెల్ 7 వతేది రు 5100 లు బాకీ వున్నట్లు భాస్కర్‌కు నోటీసుఇచ్చారట కమీషనరు. అతను 11తేది కట్టేశారు. మళ్ళీ 11తేది ఇంకొక నోటీసుఇస్తూ, మునిసిపాలిటీకి నువ్వింకా రు 5572-50లు బాకీ వున్నావు కాబట్టి, కౌన్సిలర్ పదవిలో వుండదానికి అనర్హుడవంటూ ఇంకొక నోటీసు జారీచేశారు.

ఒకసారి బాకీ పట్టివ్రాసి కట్టించుకున్న తర్వాత మళ్ళీ నోటీసివ్వడమేమిటి? వారం లోపల రు 5500 ల బాకీ ఎక్కడనుంచి వచ్చింది? ఇదికూడా మొదటి నోటీసులోనే పేర్కొనివుండ, భాస్కర్ కట్టకుంటే అతడ్ని కౌన్సిలర్‌గా అనర్హుడని ప్రకటించడాన్ని ఎవరూ అభ్యంతర పెట్టరు. మొదట నోటీసులో ఒకమొత్తంచెప్పి, రెండవ నోటీసులో అనర్హతను ప్రకటించడంతో ఇదేదో కక్షకట్టి కుట్రపన్ని చేసినట్లు చూచేవారికి అర్థమైపోతుంది. రాజకీయ ప్రత్యర్థులను, విధానాలు, విషయాలపై ఎదుర్కోవాలిగాని, చట్టంలోని లోపాలను, సాంకేతిక లొసుగులను పట్టుకుని హింసించబూనడం రాజనీతిజ్ఞత అనిపించుకోదు. ఇంతచేసీ, భాస్కర్‌ను పదవినుంచి తొలగించే ప్రయత్నం వ్యర్థమే అయింది.

ఒకవైపు నెల్లూరులో పత్రికాప్రకటన యుద్ధం కొనసాగిస్తూనే, ఇంకొకప్రక్క హైదరాబాదులో ఆనం, ఛేర్మన్ వర్గాలు ముఖ్యమంత్రికి ఒకరిపైఒకరు చాడీలుచెప్పుకుంటున్నారు. తనపై లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని రమేష్‌రెడ్డి చెప్తే ఛేర్మన్ కాంగ్రెస్ వారులకు పనులు చేసిపెడుతూ పార్టీ వ్యతిరేకులను ప్రోత్సహిస్తున్నారని రామనారాయణరెడ్డి ప్రతి ఫిర్యాదు చేశారట.

ఇంత జరిగినా, ఇంతెంత జరిగినా, ఛేర్మన్ పదవికి ఏంటోకాలేదు. పైగా ఆయనకు కౌన్సిలర్ల బలం దండిగావుంది. తెలుగుదేశంవారులే 17 మంది వున్నారు. సి పి ఎం, స్వతంత్రుల తోడుంది; కాంగ్రెస్‌లో 7 మంది ఆయన కొంగుపట్టుకుని తిరిగేవారే! ఆనం వారు ముత్యంగా ముగ్గురు. కూనానికి ఏడుగురుంటప్ప ప్రతిపక్షమంటూ ఏమీలేదు. ప్రత్యర్థులు ఇంత బలహీనులైనా, వారు అరిచే అరుపులు మాత్రం మునిసిపాలిటీని గందరగోళపరుస్తున్నాయి. ఒక్కడు గట్టిగా కేక పెట్టినా అధికారులు గడగడ వణికిపోతున్నారు. ఏమిచేస్తే ఏమంటారో అనే భయంతో నలిగిపోతున్నారు.

పెండ్లిండ్లు

గాంధర్వ వివాహం

[illegible] నిర్మాత, ప్రముఖ శ్రీ కె. రాఘవేంద్రరెడ్డి కుమార్తె సంధ్యకు, హైదరాబాదు శ్రీ [illegible] వేణుగోపాలరెడ్డి కుమారుడు మురళీధర్ వివాహం ఏప్రెల్ 6వ తేదీ [illegible] ఆడిటోరియంలో జరిగింది.

మామూలు రీతులతో కాకుండా పూలమాలల మార్పుతో అభినందన ఆశీర్వాదాలతో జరిగిన పెండ్లి ఇది. గాంధర్వ వివాహం అనేది ఇటువంటిదానినే. పెద్దలు నిర్ణయించిన సంబంధంతో ఆచార సమక్షంలో జరిగేవికూడా గాంధర్వ వివాహాల క్రిందకు వస్తాయి. కేవలం పూలమాలల పెండ్లి అయినంతమాత్రాన ఇటువంటి వాటిని ఆదర్శ వివాహాలనవచ్చునా? [illegible] ప్రేమానురాగాలు పరస్పరం [illegible] హృదయాలు బంధించలేగాని [illegible]. అట్లనే పుస్తె [illegible] మార్పుకూడా ప్రేమికులను [illegible]. అది శాస్త్రీయంగా సాంప్రదాయకంగా జరిగే పెండ్లి; లేక పూల [illegible] ఉంగరాల మార్పుతో జరిగే వివాహమా అనేది ముఖ్యంకాదు; పరస్పర ప్రేమానురాగాలు గౌరవాలతో కలకాలం జీవిత భాగస్వాములుగా [illegible] వుండడమే ప్రధానం.

మా కాలంలో కులాంతర మతాంతర వివాహాలు, కట్నకానుకలులేని పెండ్లిండ్లు ఆదర్శాలుగా వుంటాయి. సత్యవతి-మురళీధర్ వివాహం ఇటువంటిదేనని ఆశిస్తాము.

కావలి పెండ్లి

గ్రామపాటుగా [illegible] వ్యవసాయశాఖ డెమాన్‌స్ట్రేటర్ [illegible]. [illegible] శ్రీ నరసింహం; [illegible] రాజకీయాలలో [illegible] శ్రీ ఎ. వి. నరసింహరావు.

[illegible] నరసింహరావు [illegible] 'లోకువై' పోయాడు! నరసింహరావు [illegible] శ్రీ ఎం. సి. సుబ్బయ్య కుమారుడు, హైదరాబాదులో [illegible] వివాహం ఏప్రెల్ 10 తేదీ కావలి [illegible] జరిగింది. [illegible] వుల కంటే రాజకీయ మిత్రులు [illegible]!

అధ్యాపకుల కుమార్తె

[illegible] శ్రీ వి. నాగేశ్వరరావు [illegible] శ్రీమతి [illegible] బి. ఎస్‌సి., బి. ఇడి., నెల్లూరు, శ్రీ [illegible] బి. ఎస్‌సి., ఓ. ఎల్. [illegible] వివాహం 8 తేదీ గూడూరు [illegible] జరిగింది.

వెంకటగిరి ఎల్. ఐ. సి.

వెంకటగిరి ఎల్. ఐ. సి. [illegible] శ్రీ [illegible] శ్రీమతి [illegible] కుమార్తె [illegible] 8 తేదీ [illegible] జరిగింది. [illegible] వెంకటగిరిలోనే [illegible] 8 తేదీ [illegible] వివాహం జరిగింది!

మాత్రి పెండ్లిండ్లు

'మాజీమంత్రి కుమార్తె'

[illegible] శ్రీ ఎ. [illegible] మోహన్ కుమార్తె [illegible] ఎల్క్ట్రిసిటీ బోర్డులో డిప్యూటీ సెక్రటరీగానున్న శ్రీ కె. కృష్ణమూర్తి నాయుడు కుమారుడు సుదర్శన్‌కు ఇచ్చి మార్చి 18 తేదీ హైదరాబాదు [illegible] పరిణయం జరిపారు.

గూడూరు పెండ్లి

మైకా వ్యాపార [illegible] శ్రీ పూనూరు పోలిరెడ్డి కుమారుడు [illegible] బి. కాం., ఎ. సి. ఎ.; గూడూరు, శ్రీ కె. గోపాల కృష్ణారెడ్డి కుమార్తె [illegible] బి.ఎస్‌సి. వివాహం మార్చి 6 తేదీ గూడూరు డి. ఎస్. ఆర్. [illegible] జరిగింది.

[illegible]

సిండికేట్ బ్యాంక్ పెండ్లి

జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్ [illegible] శ్రీమతి కె. ఆదిలక్ష్మి కుమార్తె; విజయవాడ 1 సిండికేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజరు సత్యనారాయణ ఎం.కాం., బి.ఎల్., సి. ఎ.ఐ.ఐ.బి.; [illegible] శ్రీ వి. పార్థసారథి కుమార్తె, [illegible] కళ్యాణం మార్చి 6 తేదీ [illegible] జరిగింది.

మైసూరు-ఆరాదార్

హోటల్ వ్యాపారంలో నెల్లూరియుల [illegible] మైసూరు హోటల్ ఆర్ ఆర్. [illegible] శ్రీ [illegible] వెంకటప్ప [illegible] 30 తేదీ నెల్లూరు [illegible] జరిగింది.

ఇంజనీరు కుమార్తె

నెల్లూరు [illegible] శ్రీ పి. [illegible] కుమార్తె [illegible] శ్రీ కె. [illegible] కుమారుడు [illegible] వివాహం మార్చి 4 తేదీ నెల్లూరు [illegible] జరిగింది.

పుత్తూరు పెండ్లి- నెల్లూరు విందు

[illegible] శ్రీ [illegible] వివాహం మార్చి 30 తేదీ పుత్తూరు [illegible] కళ్యాణ మండపంలో జరిగింది.

ఈ సందర్భంలో శ్రీ [illegible] ఏప్రెల్ 2 తేదీ నెల్లూరులోని [illegible] విందు [illegible].

సినిమావార్తలు

(9 వ పేజీ తరువాయి)

[illegible] హైదరాబాదులో [illegible]

మరో రాజకీయ చిత్రం ''ప్రజాప్రతినిధి''

దాసరి నారాయణరావు [illegible] హైదరాబాదులో [illegible] కృష్ణ హీరో [illegible]. నిజంగా ప్రజాసేవ చేయాలనుకునే [illegible] ప్రతినిధిగా సేవచేయాలనే సందేశమిస్తూ [illegible] దాసరి [illegible].

కృష్ణ, మోహన్‌బాబు, గుమ్మడి, కోట శ్రీనివాసరావు, [illegible], సి.హెచ్. కృష్ణమూర్తి, [illegible] రాధ, శోభన, పావలా శ్యామల, [illegible] బేబీ [illegible]. కథ, ద్రి [illegible], సంభాషణలు, పాటలు, దాసరి నారాయణరావు. సంగీతం: [illegible], కెమెరా: [illegible] బాబు, నిర్మాత: కొడాలి బోసుబాబు.

ఎ. కోదండరామిరెడ్డి దైరెక్షన్‌లో ''రక్తాభిషేకం''

బాలకృష్ణ హీరోగా నెల్లూరియుడు ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో [illegible] ''రక్తాభిషేకం''లో రాధ, [illegible] శ్రీలక్ష్మి నటిస్తున్నారు. [illegible] సంభాషణలు: [illegible], పాటలు: వేటూరి, [illegible], నిర్మాత: [illegible].

ఉప్పు సత్యాగ్రహం

(4 వ పేజీ తరువాయి)

ప్రముఖ [illegible]. గాదెపల్లి [illegible] పత్రికకు [illegible] వార్తలను వ్రాసేవారు. [illegible] ప్రారంభం.

[illegible] స్వచ్ఛంద సేవకులుగా పేర్లు ఇవ్వడం ప్రారంభించారు. 1921 లో [illegible] 1927 లో [illegible] విద్య పూర్తి చేసుకుని ఇల్లు చేరియున్నాను. తొలిత తొలుత పేర్లు ఇచ్చినవారిలో నేనూ ఒకడను. క్రమేణా అభివృద్ధి చెంది, చాలామంది పేర్లు నమోదు చేసుకున్నారు. దువ్వూరు బలరామిరెడ్డిగారు ''మైపాడులో మీరు ఉప్పు సత్యాగ్రహం చెయ్యండి. అన్ని సౌకర్యాలు మేము చూచుకుంటాము'' అని మాట యిచ్చినారు. దాని ప్రకారమే మైపాడులో సత్యాగ్రహం ప్రారంభమైంది. అక్కడ [illegible] సముద్రతీరం దగ్గరవుంది. అనాటి స్మారక చిహ్నంగా అది ఇప్పటికీ శిథిలావస్థలో అట్లనేవున్నది. ఆ ప్రాంతంలోనే వంటయి, వసతులు, 10 తేదీ రాత్రికి మేమందరం అక్కడ సమావేశమైనాము. 11 తేదీ ఉదయం సత్యాగ్రహమును చాటినారు. మొదట జట్టులో [illegible] నియమించి, సత్యాగ్రహం చెయ్యమన్నారు.

అంతా అనిశ్చయమే; సత్యాగ్రహానికి ముందే అరెస్టు చేస్తారా; ఉప్పుచేసిన తర్వాత అరెస్టు చేస్తారా; [illegible] ఏమీ తెలియని సమయమది. [illegible] సముద్రం [illegible] కుండలలో నీరు తేవడం, [illegible] పొయ్యిపెట్టి నీరు కాగించడం జరిగింది. కానీ ఎవర్నీ అరెస్టు [illegible] దూరంనుండే అంతా గమనిస్తూ వచ్చారు. 12 తేదీ మరి [illegible], 18 తేదీ 28 మంది సత్యాగ్రహం చేసినప్పటికీ ఎవరినీ అరెస్టు చెయ్యలేదు. [illegible] మైపాడులోనూ, నెల్లూరులోనూ [illegible] పాటలు పాడుతూ వచ్చారు. [illegible] 6 మొదలు 50 రూపాయలవరకూ [illegible] వచ్చారు.

అరెస్టు [illegible] గ్రామాలకు వెళ్ళి స్వతంత్ర పోరాటాన్ని [illegible] ప్రచారం చేస్తూవచ్చాము. నా తొలి ఉపన్యాసం కావలి పట్టణంలో వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన. తర్వాత మైపాడు శిబిరం వదలి మేము [illegible] దగ్గర గోగులపల్లి చేరాము. గోగులపల్లి వాసులు [illegible] పాల్గొన్నారు.

స్వరాజ్యపోరాటం క్రొత్తశక్తిని పుంజుకున్నది. దేశంలో నలువైపులా నాయకులు శాసనాన్ని ధిక్కరించడం, అరెస్టుకావడం పత్రికలలో చదువుతూవచ్చాము.

ఆ సత్యాగ్రహం [illegible] సత్యాగ్రహం చేయనివాడుకూడా [illegible] సహాయం చేస్తూ వచ్చారు. అధికారంలో వున్న [illegible] వారు ఉప్పునుండి స్వరాజ్యం వస్తుందా [illegible] స్వరాజ్యం వస్తుందా అని గేలి చేసేవారు, చేస్తూనే వుండినారు.

జిల్లా కలెక్టరు సముఖంలో మే 26 తేదీ గూడూరు సబ్‌కలెక్టరాఫీసులో [illegible] పోలీసులు [illegible] చేశారు; [illegible] సుబ్బరామిరెడ్డి, [illegible] రెడ్డి, [illegible], దువ్వూరు బలరామిరెడ్డి, నేను. అప్పుడు [illegible] ఐ.సి.ఎస్. జిల్లా కలెక్టరు; పెద్ద ఊరేగింపులో, [illegible] మేము 11 గంటలకు కలెక్టరు సముఖంలో [illegible]. విచారణ గంటసేపుకూడా జరగలేదు. మాకు తలా మూడునెలలు [illegible] వేసి, వెంటనే వెల్లూరికి రైలులో తీసుకుపోయినారు. కలెక్టరు సౌమ్యుడు; తేలిక శిక్షనే విధించాడు. [illegible] ''మీ కర్తవ్యాన్ని మీరు పాలించారు, నా కర్తవ్యాన్ని నేను నిర్వహించాను'' అంటూ వెడలినారు. మూడు నెలల [illegible] మూడు నెలల [illegible] కనిపించింది.

ఆ రీతి మొదటిజట్టు శిక్షింపబడి జైలుకు వెళ్ళగా, తర్వాత వెంకటసుబ్బయ్యగారు, రామచంద్రారెడ్డి వగైరాలు ఎప్పుడు శిక్షింపబడ్డారో నాకు తెలియదు. మన జిల్లాలో కాంగ్రెసు ప్రత్యక్ష సంబంధం లేకుండా వుండిన పెద్ద రైతులు జైలుకు వచ్చినవారిలో [illegible] రెడ్డి, [illegible] లక్ష్మీనరసారెడ్డి, [illegible], [illegible] సుబ్బరామిరెడ్డి వగైరాలున్నారు. నేను [illegible] జైలుకు వెళ్ళినప్పుడు [illegible] జైలులో నేను కలిశాను.

ప్రస్తుతానికి కథఇంతటితో ముగిస్తాను. ఇవి జిల్లాలో ఉప్పుసత్యాగ్రహపు తొలి పలుకులనే చెప్పవచ్చును.

అప్పుడప్పుడే ప్రారంభమైన [illegible] రైతువద్ద అన్ని విషయాలను విపులంగా వర్ణిస్తానవచ్చేది.

11-4-1988 — [illegible] రెడ్డి.

★

చిత్ర సమీక్ష

(9 వ పేజీ తరువాయి)

[illegible] నటించింది. [illegible] రాజేశ్వరి, [illegible], సూరిబాబు [illegible] నటించారు.

[illegible] సంగీతం బాగుంది. ''జాబిల్లి వచ్చింది మా పల్లెకి. కృష్ణ కు ప్ర రేపల్లెకి''. పాట సొంపుగావుంది. బి. కోటేశ్వరరావు [illegible] గ్రామీణ సౌందర్యానికి నిలువుటద్దం.

★